

# మనం



## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 11 - జూలై - 2025 : పేజీలు 16


## రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాటుపడుతున్న సీఎం చంద్రబాబు



**అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**

అనంతపురం జులై 10 మనం న్యూస్ ప్రతినిధి : రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు పాటుపడుతున్నారని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కొనియాడారు. తాడిపత్రి మండలం సజ్జలదిన్నె జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశంలో

మిగతా 16లో

# ఉద్యోగాలే కాదు రాజకీయాల్లోకీ రావాలి



ఓ నిత్యవిద్యార్థి నువ్వే నాకు స్ఫూర్తి....నిన్ను చూస్తూ పెరిగాను..నిన్ను చూసే నేర్చుకున్నాను..జనం కోసం కుటుంబాన్ని వదిలి నీవు...నిత్యం ప్రజల కోసం...ప్రజల మధ్యే...నీలా సేవ చేయగలిగేలా..నన్ను ఆశీర్వదించు... నీ మార్గంలో నడుస్తూ...అందరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అహర్నిశలూ కృషి చేస్తా..."మీ నారా లోకేష్..తండ్రి చంద్రబాబు పాదాలకు నమస్కరిస్తున్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్.

**అనంతపురం మనం న్యూస్ :**



- భవిష్యత్ అంతా నాలెడ్జ్ ఎకానమీదే.
- దీనికి అనుగుణంగా మన విద్యార్థులు సిద్ధం అవ్వాలి
- నచ్చిన కళాశాలల్లో చదువుకునేలా ప్రతిభ కలిగిన విద్యార్థులకు సీట్లు.
- పుట్టపర్తిలో మెగాపేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు
- కాసేపు ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు చెప్పిన సీఎం
- తల్లి పేరిట ఒక మొక్క నాటేలా విద్యార్థులకు మొక్కలు, గ్రీన్ పాస్ పోర్టుల పంపిణీ
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సీఎం, మంత్రి లోకేష్

**అనంతపురం జూలై 10 మనం బ్యూరో :** గురు పౌర్ణమి రోజునే రాష్ట్రవ్యాప్తంగా 61 వేల పాఠశాలల్లో 2.28 కోట్ల మందితో ఈ సమావేశం నిర్వహించడం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. ఇది గిన్నీస్ రికార్డుల్లోకి ఎక్కుతుందన్నారు. మంత్రి లోకేష్ విద్యార్థిగా ఉన్న సమయంలో తాను కూడా పాఠశాల నిర్వహించే పేరెంట్స్ మీటింగ్ కు వెళ్లలేక పోయానని అన్నారు. తన సతీమణి భువనేశ్వరి ఏ సమావేశాన్ని విడవకుండా వెళ్లి లోకేష్ ను కేంబ్రిడ్జిలో చదివించేంత వరకూ శ్రద్ధపెట్టారన్నారు. తల్లి తండ్రులు కూడా తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించి వారి కెరీర్ ను తీర్చిదిద్దటంలో శ్రద్ధ తీసుకోవాలన్నారు. మహిళల ఆర్థిక సామాజిక వికాసానికి పనిచేసే ప్రభుత్వంగా గతంలో డ్వాక్రా సంఘాలనే

మిగతా 2లో






విద్యార్థులు ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా రాజకీయాల్లోకి రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు మంచి సేవలందించాలని ఆకాంక్షించారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నిర్వహించిన మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల తల్లితండ్రులు- ఉపాధ్యాయులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ముందు పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. కేంబ్రిడ్జి, స్టాన్ ఫర్డ్ లో చదువుకున్న రాజకీయాల్లోకి వచ్చి నారా లోకేష్ ఇప్పుడు విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చూస్తున్నారని సీఎం అన్నారు. ఆధునిక దేవాలయాలైన పాఠశాలలను పరిరక్షించుకునే బాధ్యత మన అందరిదీ అని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రెండో సారి విద్యార్థుల తల్లితండ్రులు- ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించిన విద్యాశాఖ మంత్రి లోకేష్ ను అభినందిస్తున్నానని అన్నారు.

# మహిళా సంఘాల చేయూతతో మరింత ప్రగతి సాధించాలి




**పుట్టపర్తి జూలై 10 మనంన్యూస్:** మహిళలు ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించినప్పుడే ఆర్థిక స్వాలంబన రాజ్యమవుతుందని కేంద్రం వ్యవసాయ రైతు గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు.ఆయన రెండు రోజులు పర్యటనలో భాగంగా పుట్టపర్తికి విచ్చేసి.గురువారంపుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో మహిళా సంఘాలు, వ్యవసాయ, జిల్లా గ్రామీణ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అచ్చం నాయుడు సెల్ఫ్ సీఈవో వాకాటి అరుణ, ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ ,కలెక్టర్,జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ,డిఆర్డి ఏ పిడి నర్సయ్య, వ్యవసాయ శాఖ ఏడి సుబ్బారావు పెడపల్లి సర్పంచ్ మంగిలి బాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు శ్రీనిధి ద్వారా 437 కోట్లు చెక్కును అందజేశారు. అంతకుమునుపు టెర్రకోట కళా ఉత్పత్తులు ప్రదర్శన మరియు అమ్మకం, విద్యానంద్ మిల్లెట్స్, మ్యాజిక్చిరుధాన్యాలఆహార ఉత్పత్తులు, వ్యవసాయ శాఖ, వితనోత్పత్తి, గ్రామీణ అభివృద్ధి సంస్థ వెలుగు స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు తయారు చేసిన ఉత్పత్తులను కేంద్ర రాష్ట్ర మంత్రులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి చౌహన్ మాట్లాడుతూ నేడు మనమంతా రసాయన ఎరువులు వాడకం వలన భూములు సారవంతం కోల్పోతున్నాయని,వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి అందువలన రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా ఘన జీవామృతం, ద్రవ జీవామృతం మీ మాంస, వంటి వ్యవసాయ పద్ధతులను వినియోగించి పంటలు దిగుబడి పెంచుకోవడంతో పాటు ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని తెలిపారు. అంతేకాకుండా మహిళా సంఘాల ద్వారా ఆంధ్ర రాష్ట్రంలో ఇప్పటికే చాలామంది మహిళలు ఆర్థిక ఎదుగుదల సాధిస్తున్నారని వారుమరింతమెరుగుపడి లక్షాధికారులు కావాలన్నదే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. మండల సమైక్యల ద్వారా సంఘాలకు ప్రభుత్వ సంస్థల ద్వారా మరింత రుణ సౌకర్యం కల్పించి ఆదుకొని, అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు, సెర్ఫ్ సిబ్బంది, మహిళా సంఘ నాయకులు, రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హాస్టళ్ళ నిర్వహణకు వార్డెన్లు అప్పుల పాలు

- మెనూ అమలు చేయడానికి అధిక వడ్డీలకు అప్పులు
- తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన సాంఘిక సంక్షేమ శాఖ

అనంతపురం రెండో నెంబర్ హాస్టల్ వార్డెన్ కె.లక్ష్మీనారాయణ




ప్రభుత్వ హాస్టల్ల నిర్వహణ వార్డెన్లకు పెను భారంగా మారింది. నిర్వహించడం సాధ్యం కాక అప్పుల పాలవుతున్నామని అనంతపురం నగరంలోని సాంఘిక సంక్షేమ శాఖ రెండో నెంబర్ హాస్టల్ వార్డెన్ కే.లక్ష్మీనారాయణ 'మనం' ఎదుట తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్లో చికెన్ 160 రూపాయలు ఉండగా అప్పుపై తమకు సరఫరా చేస్తున్న వ్యాపారులు 200 రూపాయలకు ఇస్తున్నారని వాపోయాడు. విపరీతమైన ధరలతో మెనూ అమలు చేయడానికి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి హాస్టల్ నిర్వహిస్తున్నట్లు తెలిపాడు.

**అనంతపురం జులై 10 మనం న్యూస్ :**

మిగతా 16లో

# ఉద్యోగాలే కాదు రాజకీయాల్లోకీ రావాలి








బలమైన పొదుపు వ్యవస్థను రూపకల్పన చేసి వారి అభివృద్ధికి తోడ్పాడ్డామని అన్నారు. ఇప్పుడు ప్రతీ కుటుంబంలోని పిల్లలందరినీ చదివించాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా వారందరికీ ఈ పథకాన్ని వర్తింప చేసి ఆ కుటుంబాల్లో వెలుగులు తీసుకువచ్చామని అన్నారు.


**విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత విద్యా శాఖ మంత్రి లోకేష్ దే:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరి భవిష్యత్తునూ తీర్చిదిద్దే విద్యాశాఖ బాధ్యతను మంత్రి లోకేష్ ఏరికోరి తీసుకున్నారని సీఎం అన్నారు. స్టాన్ ఫర్డ్ , కేంబ్రిడ్జి లాంటి విద్యా సంస్థల్లో చదువుకున్న ఆయన రాష్ట్రంలోని విద్యార్థులకూ మంచి నాణ్యమైన విద్యను అందిస్తారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దే బాధ్యత తమ కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు . దీనిపై సీఎం మాట్లాడుతూ “ గత ఏడాది మొదటి విడత పేరెంట్ టీచర్ మీటింగ్ ను 44 వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలల్లోనే నిర్వహించామన్నారు. ఈసారి ప్రైవేటు స్కూళ్లలో సైతం మీటింగ్ లు జరిపేలా చూశామన్నారు. నెల్లూరులోని ఓ ప్రభుత్వ పాఠశాలలో సీట్లు ఖాళీ లేవని నో వేకెన్సీ బోర్డు పెట్టారంటే విద్యా నాణ్యత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠాలు చెప్పే ఉపాధ్యాయులకు అత్యుత్తమ నైపుణ్యం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0కు 2.28 కోట్ల మంది హాజరయ్యారన్నారు. గిన్నీస్ రికార్డు సాధించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. తల్లి పేరిట ప్రతీ విద్యార్థి ఒక మొక్క నాటేలా చర్యలు తీసుకున్నామన్నారు.. మొక్కను సంరక్షిస్తూ పురోగతి నమోదు చేసేలా గ్రీన్ పాస్ పోర్టు కూడా ఇచ్చామన్నారు.. విద్యార్థుల హాజరు, మార్కులు, ప్రవర్తన ఇలా అన్ని అంశాలను లీప్ యాప్ ద్వారా అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం, బూట్లు, బెల్టు, బ్యాగ్ లు ఇచ్చామని, విద్యార్థులకు ఇచ్చిన కిట్లపై ఎలాంటి వ్యక్తుల ఫోటోలు పెట్టలేదన్నారు. వీటి కోసం రూ. 980 కోట్లు వ్యయం చేశామని,విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన సన్న బియ్యంతో మధ్యాహ్న బోజనం పెడుతున్నామన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించేలా షైనింగ్ స్టార్స్ పేరిట అవార్డులు ఇస్తున్నామన్నారు. ఈ విద్యార్థులకు నచ్చిన కళాశాలల్లో చదువుకునేలా ప్రణాళిక రూపొందిస్తామని సీఎం స్పష్టం చేశారు. రాబోయే కాలంలో భవిష్యత్ అంతా నాలెడ్జి ఎకానమీదేనని దానిని అందిపుచ్చు కునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అన్నారు.





**డీఎస్సీలతో ఉపాధ్యాయుల నియామక ఘనత మాదే :** కూటమి అధికారంలోకి వస్తూనే 16,347 పోస్టులతో మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆగస్టు లోగా ఉపాధ్యాయులుగా ఎంపికైన వారంతా శిక్షణ తీసుకుని పాఠశాలలకు వస్తారని సీఎం వివరించారు. గతంలోనూ 12 సార్లు డీఎస్సీలు వేసి 1.66 లక్షల మంది ఉపాధ్యాయులను నియమించిన ఘనత తమదేనని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని అన్నారు. గత ఐదేళ్లలో టోఫెల్, ఐబీ సిలబస్ పేరిట గందరగోళ పరిచారని ఏ ఒక్కటీ అమలు చేయలేదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయుల బదిలీలను కూడా పారదర్శకంగా నిర్వహించామని అన్నారు. విద్యాశాఖలో అమలు చేస్తున్న సంస్కరణలతో పాటు వ్యవస్థను మెరుగు పర్చేందుకు తల్లితండ్రులు , ఉపాధ్యాయుల అందరి నుంచి సూచనలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో విశాఖ ఏజెన్సీలో పెద్ద ఎత్తున గంజాయి పండించారని.. డ్రగ్స్ కు కేంద్రంగా రాష్ట్రాన్ని మార్చారని సీఎం అన్నారు. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపామని పండించినా, విక్రయించినా అదే వారికి చివరి రోజు అవుతుందని ఆయన హెచ్చరించారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం ద్వారా ఈ మహమ్మారిని నియంత్రించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. మత్తుపదార్థాలు విక్రయించేవారి ఆస్తుల స్వాధీనంతో పాటు ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాలు రాకుండా కట్టడి చేస్తామన్నారు.

**వనరుల సద్వినియోగంపై విద్యార్థులకు పాఠం :** విద్యార్థుల తల్లితండ్రులు- ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 2.0 లో భాగంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ తో కలిసి కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో విద్యార్థులు-వారి తల్లి తండ్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. తొలుత పాఠశాల ఆవరణలో విద్యార్థులు చిత్రించిన తల్లికి వందనం పోస్టర్లు, కళారూపాలను సీఎం తిలకించారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లోగో తో రూపొందించిన పోటో ఫ్రేమ్ లో సీఎం మంత్రి లోకేష్ , ఎన్సీసీ కేడెట్ లతో కలిసి ఫోటో దిగారు అనంతరం విద్యార్థులు, వారి తల్లితండ్రులతో ముఖ్యమంత్రి చంద్ర బాబు, మంత్రి నారా లోకేష్‌లు ముచ్చటించారు. విద్యార్థుల తల్లితండ్రులకు, విద్యార్థికి ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చిన సీఎం, మార్కులు పెంచుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థులు హాజరు, మార్కుల వివరాలను స్వయంగా తల్లితండ్రులకు వివరించి కౌన్సిలింగ్ చేశారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల వివరాలను తెలియచేసేలా సమాచారం పంపుతున్నామని విద్యాశాఖ మంత్రి లోకేష్ సీఎంకు వివరించారు. విద్యార్థులను పాఠశాలకు నిరంతరం పంపేలా కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద ఆర్థిక సాయం అందిస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు చెందిన తరగతి గదిని పరిశీలించి వారితో మాట్లాడారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించి వారిలో స్ఫూర్తిని నింపేలా దిశానిర్దేశం చేశారు. తర్వాత పాఠశాలలోని 8 తరగతి గదిలోకి వెళ్లిన సీఎం కాసేపు ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠం చెప్పారు. సోషల్ సైన్స్ లోని వనరులు అనే పాఠాన్ని విద్యార్థులకు బోధించారు. మరో వైపు విద్యార్థులతో కలిసి బెంచిపై కూర్చున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ .. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన సోషల్ సైన్స్ పాఠాన్ని శ్రద్ధగా విన్నారు. సహజ వనరులు, పునరుద్పాదక, పునరుత్పాదకం కాని వనరుల గురించి సీఎం విద్యార్థులకు వివరించి చెప్పారు. సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే వనరుల సద్వినియోగం అవసర మని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు చదువుకునే






పాఠ్యపుస్తకాలను కూడా ఇతరులు మరోమారు వినియోగి ంచుకునేలాజాగ్రత్తగా వాడాలని సీఎం సూచనలు చేశారు. విద్యుత్, నీరు లాంటి వనరుల సద్వినియోగం సామాజిక బాధ్యత అంటూ విద్యార్థులకు వివరించి చెప్పారు.

కొత్త ఆలోచనలు, ఆవిష్కరణల వైపు విద్యార్థులు దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు.

**విద్యార్థులతో కింద కూర్చుని మధ్యాహ్న బోజనం చేసిన సీఎం :** గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి పారిపోయిందని ఇప్పుడు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి ఉందని సీఎం అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు పుట్టపర్తి లో స్టేడియం నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నట్టు సీఎం పేర్కొన్నారు. కొత్తచెరువు పాఠశాల స్థల దాత, భవనాన్ని నిర్మించి ఇచ్చిన పీవీ సూర్యనారాయణ, పార్వతమ్మ దంపతులను ముఖ్యమంత్రి సత్కరించారు. మరోవైపు డ్రగ్స్ వద్దు బ్రో అంటూ సమావేశంలో నినదించి విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు . అనంతరం తల్లి పేరిట ఒక మొక్క నాటేలా విద్యార్థులకు ముఖ్యమంత్రి మొక్కలను పంపిణీ చేశారు. వాటి పురోగతిని నమోదు చేసేలా గ్రీన్ పాస్ పోర్టును కూడా అందించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులంతా ముఖ్యమంత్రి సమక్షంలో తమ తల్లులకు నమస్కరించి వారి నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కొత్త చెరువు జెడ్పీ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని వారితో కలిసి కింద కూర్చుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరగించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ సైతం అక్కడే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న బోజనాన్ని తిన్నారు. పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న ఆహార పదార్థాల నాణ్యత, రుచి బాగుందని సీఎం కితాబిచ్చారు.



# విజన్ మోదీ సాకారం, వికసిత్ భారత్ కోసం ప్రార్థనలు

### షిరిడీ సాయి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు



**ధర్మవరం, జూలై 10 మనం న్యూస్ :** గురుపౌర్ణమి పవిత్రదినాన్ని పురస్కరించుకుని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ గురువారం పట్టణంలోని షిరిడి సాయిబాబా ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజలందరినీ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నడిపించమని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శాంతియుత, భక్తి వాతావరణం మధ్య శ్రీ సాయిబాబా దివ్యదర్శనం పొందడం తనకు మహదానందాన్ని కలిగించిందన్నారు. గురుపౌర్ణమి పర్వదినాన భక్తులతో కలిసి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక అపూర్వ అనుభూతియన్నారు. దేశం వికసిత దిశగా ముందుకు సాగేందుకు భగవంతుని ఆశీస్సులు అవసరమన్నారు. అందుకే, వికసిత్ భారత్ 2047, స్వర్ణ ఆంధ్ర లక్ష్యాల సాధన కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశామన్నారు. అలాగే, రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు కోసం మనస్ఫూర్తిగా దైవాన్ని ప్రార్థించామన్నారు.. ప్రధాని నరేంద్ర మోదీ విజన్ మోదీ 2047 విజయవంతంగా అమలు కావాలని తాము ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. సాయి బాబా ఆశీస్సులతోమనంవినయం, సేవా భావం, ఐక్యతను ఆలంబనగా చేసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ గురుపౌర్ణమి రోజున ప్రజలందరికీ ఆరోగ్యం, సమానత్వం వంటి అవకాశాలతో కూడిన సమృద్ధిశాల ఆంధ్రప్రదేశ్ కోసం ప్రార్థించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ మండలాల బీజేపీ అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

### - లడ్డు వేలంపాటను 40 వేలకు దక్కించుకున్న లక్ష్మీనారాయణ రెడ్డి దంపతులు - పెద్ద ఎత్తున భక్తులు మహిళలు హాజరు



**సోమందేపల్లి టౌన్ జూలై 10 మనంన్యూస్ :** మండల కేంద్రమైన సోమం దేపల్లి లోని శ్రీ షిరిడి సాయి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఆలయ కమిటీవారు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండిస్వామివారికిజపతపహోమాలు, కుంకుమార్చన, సహస్రకలసాభిషేకం వేద పండితులు నిర్వహిం చారు. మధ్యాహ్నం మంగళహారతి తర్వాత వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి వారి లడ్డును వేలం వేయగా సాయాబాబా గుడి ఆలయ ధర్మకర్త లక్ష్మినారాయణరెడ్డి 40 వేలకు లడ్డుని వేలంలో పాడి దక్కించుకున్నారు. వేద మంత్రాలతో, ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డుని లక్ష్మినారాయణరెడ్డి దంపతులకు ఆలయ కమిటీ వారు అందించి,పూలమాలలు,శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగాఆలయం భక్తులతో కిటకిటలాడింది.



# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించిన ప్రభుత్వం

- పాఠశాలలు ప్రారంభం అయిన రోజే తల్లికి వందనం
- విద్యార్థులకు నాణ్యమైన సన్న బియ్యంతో భోజనం
- మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్‌తో విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు
- ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగారు




**శెట్టూరు జులై 10 మనంన్యూస్ :** గత ఐదేళ్లలో పాఠశాలల్లో నాడు నేడు పేరుతో కనీస వసతులు కూడా కల్పించకుండా నిర్వీర్యం చేశారని, నేడు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్యతో పాటు సన్న బియ్యంతో మంచి భోజనం అందిస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పాఠశాల లో జరుగుతున్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో భాగంగాశెట్టూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పీటీఎమ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , జిల్లా ఫారెస్ట్ అధికారి విగ్నేష్‌లు పాల్గొనగ పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అక్కడే మొక్కలు నాటటం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యొక్క ఉన్నతి కోసం మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారని, ప్రతి విద్యార్థి ఎలా చదువుతున్నాడు, ప్రవర్తన ఎలా ఉంది అని తెలుసుకునేందుకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు.. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగారని, భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా సీట్లు లేవని చెప్పే రోజులు వస్తాయని అందుకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.. ప్రతి విద్యార్థి కూడా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు.. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా అవసరం ఉన్న చోట పాఠశాలలకు 35 లక్షల రూపాయల విలువ చేసే డెస్కులను తెప్పించగా అందులో శెట్టూరు ఉన్నత పాకఠశాలకు 175 డెస్కులు అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వారంలో ఒక రోజు పూర్తిగా క్రీడల కోసం కేటాయించారని అందుకోసం ఆగష్టులో ప్రతి పాఠశాలకు రెండు క్రికెట్ కిట్లు అందిస్తామని చెప్పారు..



# బుక్కచెర్ల సొసైటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరణ



**రాప్తాడు, జూలై 10,మనం న్యూస్:** రాప్తాడు మండలం బుక్కచెర్ల సహకార సంఘం సొసైటీ చైర్మన్ గా యం. యం.బ్రహ్మానందరెడ్డి గురువారం సొసైటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ యం. బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం సొసైటీలోని ఖాతాదారులు, రైతులందరికీ అందుబాటులోఉండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే పరిటాల సునీతమంజూరుచేసే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సకాలంలో అందించి సేవలుఅందిస్తామన్నారు. కార్యక్రమంలో బుక్కచెర్ల చెరువు సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, రైతులు గోవిందరెడ్డి,రఘునాథరెడ్డి,లోకనాథ్ రెడ్డి, ఓబులేసు, యం.నలప రెడ్డి సొసైటీ అధికారులు నరసప్ప, భరత్ పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి వేడుకల్లో ఆధ్యాత్మిక మహోత్సవం : గిన్నిస్ ప్రపంచ రికార్డుతో పుట్టపర్తిలో చారిత్రాత్మక ఘట్టం

- భక్తి, సమిష్టి, సేవ, పుట్టపర్తి లోకానికి ఇచ్చిన సందేశం
- సాయి గాయత్రీ మంత్రంతో ప్రపంచానికి శాంతి సందేశం
- సాయి మిషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు దేశానికి ఆజ్ఞాపథం
- రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



**పుట్టపర్తి, జూలై 10 మనంన్యూస్ :** పవిత్ర గురు పౌర్ణమి సందర్భంగా గురువారం పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి బాబా ఆలయంలో నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకలు ఆధ్యాత్మిక భక్తితో, సేవా స్ఫూర్తితో అర్థవంతంగా సాగాయి. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్, కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో కలసి పాల్గొన్నారు. వేదికపై భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సమాధి వద్ద మంత్రి పుష్పాంజలి ఘటించి, దేశ ప్రజలందరికీ శాంతి, సంపద, సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రార్థించారు. ఈ సందర్భంగా జరిగిన సాయి గాయత్రీ మంత్ర జపంలో ప్రపంచ వ్యాప్తంగా ఒకేసారి 11,000 మందికి పైగా భక్తులు పాల్గొనడమే అధికారిక గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గా గుర్తించబడింది. ఇది కేవలం రికార్డు కాదని ఒక ఆధ్యాత్మిక విప్లవమని మంత్రి వ్యాఖ్యానించారు. 2025 జూన్ 15న 10 నిమిషాల పాటు ఆన్లైన్‌లో ఒకేసారి సాయి గాయత్రీ మంత్రాన్ని పఠించడం ఘటన 1,857 మంది భక్తుల మునుపటి రికార్డును అధిగమించి, ప్రపంచ స్థాయి రికార్డుగా నిలిచింది. ఈ రికార్డును గిన్నిస్ అధికార ప్రతినిధి స్వప్నిల్ దర్నికార్ అధికారికంగా ప్రదానం చేశారు. అలాగే ఇది కేవలం ప్రపంచ రికార్డు కాదని, ఇది సాయి మార్గంలో నడిచే భక్తుల ఆధ్యాత్మిక ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.సాయి గాయత్రీలో ఐక్యమైన 11,000 స్వరాలు ప్రపంచానికి దైవిక ప్రకంపనలు పంపించాయన్నారు. భక్తి, మానవత్వం, సేవలోని విలువలుప్రజాజీవితంలో స్ఫూర్తిగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సాయి మిషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు, ఆధ్యాత్మికత, సాంకేతికత కలయికకు నూతన దిక్సూచి ఏర్పడిందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో ధర్మం, ప్రేమ, సేవ వంటి మౌలిక విలువలను నూరిపోసే ఈతరహాకార్యక్రమాలకునిత్యంప్రోత్సాహం అందిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.



# ఘనంగా విద్యుత్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం 2.0

**కుందుర్పి జూలై 10,మనంన్యూస్:** మండల కేంద్రంలోని విద్యుత్ కాలనీలో నిర్వహించినమెగాపేరెంట్స్ఆత్మీయసమావేశంసందర్భంగా వక్తులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి , సృజ నాత్మకత పెంచడానికి, విద్యార్థులకు భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి ఈ మెగా పేరెంట్స్‌టీచర్స్‌మీటింగ్ ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ మారుతీశ్వరి రామ్మూర్తి తెలిపారు. అంతేకాకుండా సమాజంలో ఎవరూ ఏ వృత్తి చేపట్టినా, వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, విద్యతోనే దేనినైనా సాధించవచ్చు,అని చెప్పారు. అలాగే ప్రధానోపాధ్యా యురాలు సునీత మాట్లాడుతూ తల్లికి వందనంఅనేఅంశంపైద్వారావివరిస్తూపిల్లలద్వారా తల్లులకు పాదాభివందనం పిల్లలనుసెల్ఫోన్లకుదూరంగాఉంచిపిల్లలకుక్రమశిక్షణనేర్పించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారుతీశ్వరి రామ్మూర్తి, మాజీ జెడ్పిటిసి రాజగోపాల్, ఎంపీటీసీ గంగమ్మ ఎస్ఎంసి చైర్మన్. ఎస్ బి రాఘవేంద్ర, ఉపాధ్యాయులు, పిల్లలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# తప్పుడు హామీలతోనే కూటమి ప్రభుత్వం గద్దెనెక్కింది



**పెనుకొండ జులై 10 మనంన్యూస్ :** తప్పుడు హామీలతోనే కూటమి ప్రభుత్వం గద్దెనెక్కిందని వైఎస్ఆర్సిపి వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర అన్నారు. గురువారం మునిమడుగు, గుట్టూరు గ్రామాలలో బాబు సూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం విస్మరించిన హామీలను ప్రజలకు తెలియజేశారు. ఇంటింటికి వంచన పోస్టర్ల ద్వారా క్యూఆర్ స్కాన్ చేసి ప్రభుత్వం ఇవ్వాల్సిన పథకాల లబ్ధి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ బాబు, శ్రీకాంత్ రెడ్డి, గుట్టూరు సర్పంచ్ నాగరత్నమ్మ, మలిరెడ్డి, నారాయణస్వామి, పాదయాత్ర నటేశు, కిష్టప్ప, శేఖరప్ప, వెంకటేశులు,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలి

### రాప్తాడు కన్వీనర్ పంపు కొండప్ప



**రాప్తాడు,జులై 10, మనంన్యూస్:** రాప్తాడు మండల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకునాణ్యమైనవిద్యను అందించాలని రాప్తాడు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొండప్ప సూచించారు. గురువారం ఆత్మీయ సమావేశంలో ఆదర్శ పాఠశాల కేజీబీవీ వసతిగృహంలో ప్రసంగించారు. కన్వీనర్ కొండప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో రాప్తాడు మండల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరికీ సౌకర్యాలు కల్పించి క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తామన్నారు. కార్యక్రమంలో సిఐ శ్రీహర్ష, రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాలు,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అంజలి దేవి, కేజీబీవీ ఎస్ఓ ముత్యాలమ్మ, చైర్మన్ నాగరత్న,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుడిబండలో మెగా తల్లి దండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**గుడిబండ,జులై 10,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడి బండ స్థానిక మహాత్మ జ్యోతి భాపులే బాలికల కళాశాల యందు గురువారం మెగా పేరెంట్స్,టీచర్స్ విద్యార్థుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం నకు ముఖ్య అతిథులుగా స్థానిక తహసీల్దార్ శ్రీధర్, ఎం జే పి కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ క్రిష్ణమూర్తి,టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప,మాజీ కన్వీనర్ మద్దన కుంటప్ప,నాయకులు శివకుమార్,షబ్బీర్,తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్ర మంలో భాగంగా అధ్యాపకులు తల్లిదండ్రులతో ముఖాముఖి తరగతి గది సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ప్రగతి , ఆరోగ్యం పత్రం, వ్యక్తిగత ప్రవర్తన, మానసిక, శారీరక వికాసం, మొద లైనా అంశాలుపట్ల చర్చించడం జరిగింది. ప్రమిళ అనే పేరెంట్ యాం కరింగ్మదర్గా కార్యక్రమం నిర్వహించారు. రాణి అను పేరెంట్ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతి పత్రం కళాశాల అభివృద్ధి మొదలైన అంశాల గురించి స్పష్టంగా వివరించారు. తహసిల్దార్ శ్రీధర్ మెగా పేరెంట్ టీచర్స్ డే ఉద్దేశం గురించి స్పష్టంగా వివరించారు. కళాశాల కమిటీ చైర్మన్ కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు, మరియు కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.




# ముగ్గురు దేవుళ్లను కలిపి మెగా పీటీఎంని నిర్వహించుకున్నాం

- ఇలాంటి ఆలోచన చేసిన మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు
- ధర్మవరంలో జరిగిన మెగా పీటీఎం2.0లో పరిటాల శ్రీరామ్
- చదువుతో పాటు క్రమశిక్షణ ముఖ్యమన్న పరిటాల శ్రీరామ్



**ధర్మవరం జులై 10 మనం న్యూస్ :** మాతృదేవోభవా, పితృదేవోభవా, ఆచార్యదేవోభవా అని పలికే ముగ్గురు దేవుళ్లను ఒక్క చోట చేర్చడానికి మెగా పీటీఎం కార్యక్రమాన్ని నిర్వహించే ఆలోచన చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలంటూ ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని గుట్టకిందపల్లిలో గల మోడల్ స్కూల్లో గురువారం జరిగిన మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో శ్రీరామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆప్యాయంగా పలకరించారు. స్వయంగా తల్లిదండ్రులకు పాదపూజ చేసే కార్యక్రమాన్ని ఆయన వీక్షించారు. అలాగే పాఠశాలలో తరగతి గదులన్నీ పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి అక్కడ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, ఎంఈఓ, ఇతర టిడిపి నాయకులు స్థానిక పెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి వారికి గ్రీన్ పాస్ పోర్టులు అందజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎలాంటి స్వార్థం లేకుండా మన భవిష్యత్తు గురించి ఆలోచించేది, మనం బాగుండాలని కోరుకునేది, తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు మాత్రమేనన్నారు. ఒకప్పుడు పాఠశాలకు వెళ్లాలంటే నాలుగైదు కిలోమీటర్లు నడిచి వెళ్లే వారని.. కానీ ఇప్పుడు మన వద్దకే పాఠశాలలు వచ్చాయన్నారు. ఈ జనరేషన్‌లో పుట్టడం ఒక అదృష్టంగా భావించాలన్నారు. ఉపాధ్యాయులు పిల్లల్ని ఉన్నత శిఖరాలు చేర్చేందుకు చాలా కష్టపడుతుంటార న్నారు.అయితే వారు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు ఇతర ఉన్నత రంగాల్లో ఉండటం కంటే.. మంచి విలువలతో కూడినమానవత్వం కలిగిన మనుషులుగా సమాజంలో ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకోవాలని శ్రీరామ్ సూచించారు. విలువలు లేని విద్య సమాజానికి మంచిది కాదన్నారు. గతంలో సెల్ ఫోన్లు లేని కాలంలో కూడా తాము చదువుకున్నామని, ఇప్పుడు ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులోకి తెచ్చారన్నారు. టెక్నాలజీ, కమ్యూనికేషన్, మేనేజ్మెంట్ స్కిల్స్ వంటి వాటితో కరికులం రూపొందించారంటే.. ఇందులో మంత్రి నారా లోకేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాలన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యా కానుక కిట్లు అందజేశారన్నారు. అలాంటి మహనీయుల గురించి తెలుసుకునే అవకాశం ఈ విధంగా మనకు కల్పించారన్నారు. పిల్లలు ఎదిగే క్రమంలో చాలా ఇబ్బందులు పడుతుంటారని... వాటిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. పిల్లలకు కూడా గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ గురించి ఖచ్చితంగా తెలియజేయా లని ఆయన సూచించారు. తల్లిదండ్రులు పిల్లలతో సన్నిహితంగా లేకపోతే వారి మనసులో ఏముంది వారి ప్రవర్తన ఎలా ఉందన్నది తెలుసు కోలేరన్నారు. ఈ క్రమంలో ఏదైనా జరగరానిది.. జరిగితే ఆ తర్వాత అందరం బాధపడాల్సి ఉంటుంద న్నారు. పిల్లల మానసిక పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు వారితో మాట్లాడుతూ తెలుసు కోవాలన్నారు. పిల్లలు తల్లిదండ్రులను గౌరవించే సంస్కృతి చిన్నప్పటి నుంచేఉండాలన్నారు.తల్లిదండ్రులు,గురువులకుపాదనమస్కారం చేయడమ న్నది చాలా ముఖ్యమన్నారు.వారి ఆశీస్సులు ఉంటేనే మనం ఏదైనా సాధించ గలమన్నారు. ప్రస్తుతం తల్లి పేరుతో ఇస్తున్న మొక్కను మన అమ్మలాగా చూసుకోవాలనిశ్రీరామ్ సూచించారు ఇందుకు సంబంధించిన వివరాలన్నీగ్రీన్ పాస్ పోర్ట్ బుక్ లో ఉంటాయన్నారు. పర్యావరణ పరిరక్షణలో మనం కూడా భాగం కావాలన్న ఉద్దేశ్యంతోనే ఈకార్యక్రమం చేపట్టినట్టు శ్రీరామ్ చెప్పారు..





# మీ కష్టాలు తీర్చే శక్తి మీ పిల్లలకే ఉంది

### తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ కాలవ



**రాయదుర్గం జూలై 10 మనం న్యూస్ :** చదువుకునే సమయంలో మీ పిల్లలను ఇతరాత్ర పనులకు ఉపయోగించుకోవద్దని తల్లిదండ్రులకు ప్రభుత్వం విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గం పట్టణంలోని బాల గంగాధర తిలక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అత్యంత ప్రతిభావంతులని గుర్తు చేశారు. డీఎస్సీ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగం సంపాదించిన ఉపాధ్యాయుల వృత్తిలో కొలువు తీరడం అన్నది అంత తేలికైన విషయం కాదన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల విద్యాభ్యాసం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ పిల్లల ప్రోగ్రాస్ రిపోర్టులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. ఏ సబ్జెక్టులో మంచి మార్కులతో రాణిస్తున్నారో గుర్తించాలన్నారు. ఆ బాధ్యత పూర్తి తల్లిదండ్రులదేనని గుర్తుచేశారు. తద్వారా తమ పిల్లలు భవిష్యత్తులో ఎందులో రాణించ గలుగుతారో తెలుసుకోవడం సులువవుతుంద న్నారు. మీ పిల్లల ఆసక్తిని గుర్తించి ఏ రంగంలో రాణించగలరో ఆ రంగంపై వారిని ప్రోత్సహించా లని సూచించారు. కొందరు తల్లిదండ్రులు ఇంట్లో ఏ చిన్న కార్యక్రమం జరిగిన వెంటనే తమ పిల్లలను ఆరోజు స్కూలుకు పంపడం మానిపిస్తున్నారనిఆందోళనచెందారు. దానివల్ల విద్యార్థులు పాఠ్యాంశాలకుదూరమయ్యేపరిస్థితులు ఎదురవుతాయన్నారు. పిల్లలకు సెలవు రోజుల్లోనే తల్లిదండ్రులు తమ ఇంటి కార్యక్రమాలను జరుపుకొనే విధంగా ముందు జాగ్రత్తలు పాటించాలన్నారు. తల్లిదండ్రులు సూర్యోదయం ముందే నిద్రలేవటం అలవాటు చేసుకోవటంతో పాటు తమ పిల్లలు అదే సమయానికి నిద్రలేచే విధంగా చూడాలన్నారు. ఉదయాన్నే నిద్ర లేచే కుటుంబాలు సుఖసంతోషాలతో ఉంటాయన్నారు. పిల్లలను పొద్దున్నే నిద్ర లేపి చదివించడం ప్రతి కుటుంబంలో జరగాలన్నారు.పిల్లలనుకేవలంచదువులకేపరిమితం చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధ్యతను గుర్తెరిగి రాణించే విద్యార్థులు భవిష్యత్తులో తల్లిదండ్రుల కష్టాలు తీర్చే శక్తివంతులుగా తయారవుతారని సూచించారు.






# విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయం



– డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకులం ప్రిన్సిపాల్ అపర్ణ

**అమరాపురం,జులై 10,మనంన్యూస్:** విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యతమైన విద్యానందిస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే తమ ద్యేయమని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకులం పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి అపర్ణ తెలిపారు. మండల కేంద్రమైన అమరాపురం సమీపంలోని హలుకురు గ్రామం వద్దనున్న అంబేద్కర్ గురుకులం పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్,టీచర్స్ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురుకులం పాఠశాల,కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గౌడన కుంట కవితమ్మ భర్త దేవరాజు,వైస్ చైర్మన్ తమ్మడేపల్లి వెంకటేష్, అమరాపురం కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ సూర్యదేవ నాయక్ తదితరులు హాజరుయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాలమేరకు గురుకులం పాఠశాల ఆవరణంలో మెగా పేరెంట్స్,టీచర్స్ విద్యార్థుల సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వం పార్య పుస్తకాలు,నోట్ పుస్తకాలు, యూని ఫారం,షు, బెల్ట్,బ్యాడ్జ్, తదితర వాటితో పాటు నాణ్యమైన ఉచిత భోజన వసతులు కల్పిస్తున్న విషయం తెల్సిందేనన్నారు. అదేవిదంగా అన్ని అర్హతలు ఉన్న ఉపాధ్యాయులచే క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తున్న విషయం తెల్సిందేనన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన విద్యాబ్యాసం చేస్తూ విద్యార్థుల మంచి భవిష్యత్ కు పునాదులు వేయడం జరుగుతుందన్నారు. తమ పిల్లలను విద్యార్థుల తల్లితండ్రులు పాఠశాలకు సక్రమంగా పంపించేదిశగా పాటు పడాలని ఆమె తెలిపారు. 2025,26వ విద్యాసంవత్సరంలో మంచి మార్కులు సాధించిన 5నుంచి 10వతరగతి చదువుకుంటున్న ప్రతిభ విద్యార్థులు రిషిత,దీప, లక్ష్మీప్రణీత,హర్షితలిఖిత,కీర్తన,ప్రవన లకు కెనరా బ్యాంకు సౌజన్యంతో అమరాపురం కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ సూర్యదేవ నాయక్ చేతులు మీదుగా ఒక్కొక్క విద్యార్ధికి రూ 5వేలు చొప్పున నగదు ప్రో త్సాహక బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలోవిద్యార్థులతల్లితండ్రులు, అధ్యాపక బృందం,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



# మరూరు సొసైటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరణ



**రాప్తాడు, జూలై 10,మనం న్యూస్:** రాప్తాడుమండలం మరూరు సహకార సంఘం సొసైటీచైర్మన్‌గాగోనుగుంట్లగోపాల్ గురువారం సొసైటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ గోనుగుంట్ల గోపాల్ మాట్లాడుతూ సహకార సంఘం సొసైటీలోని ఖాతాదారులు, రైతులందరికీ అందుబాటులో ఉండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే పరిటాల సునీత మంజూరు చేసే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సకాలంలో అందించి సేవలు అందిస్తామన్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులు సూరి, కేశవయ్య, రాప్తాడునారాయణస్వామి, జయరాముడు, కేశవయ్య వెంకట్ రాముడు పాల్గొన్నారు.

# మడకశిరలో కన్నులపండువగా గురుపౌర్ణమి వేడుకలు



– పోటెత్తిన భక్తజనం ఏర్పాట్లు భేష్

**మడకశిర,జులై 10,మనంన్యూస్:** మడకశిర పట్టణంలో రెండవ షిర్డిగా ప్రసిద్ధి చెందుతున్న శ్రీ షిర్డి సాయిబాబా సన్నిదానంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు. ఉదయం బాబా వారికి వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణచేసి మహా మంగళ హారతి తీర్థప్రసాదం వినియోగించారు. గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ షిర్డి సాయి బాబా దర్శనం కోసం ఉదయం నుంచి భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో భక్తులు దేవాలయం కమిటీ నిర్వాహకులను ప్రశంశించారు. శ్రీ షిర్డి సాయి బాబా దేవాలయం అభివృద్ధి కమిటీ,దాతల సహాయ సహకారములతో భక్తులకు అన్నప్రసాదం చేపట్టారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదానం శిబిరంనకు అనూహ్య స్పందన లభించడం విశేషం. శ్రీ మహా గణపతి,శ్రీ దత్తాత్రేయ,శ్రీ దత్త బాణలింగేశ్వర,శ్రీ ఆంజనేయ స్వామి వార్లకు ప్రత్యేక అలంకరణచేసి పూజలు నిర్వహించారు. ఏదిఏమైనను మడకశిర పట్టణంలో పండుగా వాతావరణంలో జరిగిన గురు పౌర్ణమి వేడుకలకు భక్తజనం పోటెత్తారు. గురుపౌర్ణమి వేడుకలు కార్యక్రమాలలో తమవంతు బాధ్యతగా,స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసిన బాబా సేవకులకు శ్రీ షిర్డి సాయిబాబా దేవాలయంవ్యవస్థాపకులు,మాజీడిఎస్పీఓ చంద్రశేఖర్ రెడ్డి దంపతులు శ్రీమతి విజయ లక్ష్మీ,శ్రీ షిర్డీ సేవా సమితి ట్రస్ట్ నిర్వాహకులు పేరుపేరున కృత్ఞతలు తెలియజేసారు. యావన్మంది భక్తులను



బాబా అన్నివిధాలుగా కాపాడాలని, అంతా మంచి జరగాలనివారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈప్రాంతభక్తులేకాక,కర్నాటక,ఉమ్మడి అనంతపురం జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్



**పుట్టపర్తి జులై 10 మనం న్యూస్ :** పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో గురు పూర్ణిమ సందర్భంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా మహా సమాధిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎంపీ పార్థసారథితో పాటు సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు ఆర్ జే రత్నాకర్ మహా సమాధిని దర్శించుచున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్త చెరువులో ఏర్పాటుచేసిన మెగా పిటిఎం 2 కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య మంత్రి చంద్రబాబు మంత్రి నారా లోకేష్ బాబు, సత్య సాయి మహాసమాధిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. నవంబర్‌లో జరిగే బాబా 100 వ శతజయంతి వేడుకల సందర్భంగా సత్యసాయి ట్రస్ట్ఆధ్వర్యంలోనిర్వహించే కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. అనంతరం నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు సత్య సాయి ఎయిర్పోర్ట్ చేరుకొని ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ముఖ్య మంత్రికి సత్య సాయి జిల్లాకి చెందిన మంత్రులు సవితమ్మ ,ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి , పరిటాల సునీతమ్మ , మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్ ,అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ , మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ముఖ్యమంత్రికివీడ్కోలుపలికారు. సత్యసాయి విమానాశ్రయంలో మంత్రి నారా లోకేశ్ సత్య సాయి జిల్లాకుచెందినమంత్రులు ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా నియోజకవర్గాల సమస్యలపై చర్చించారు అదేవిధంగా పార్టీ కార్యక్రమాలపై వ్యక్తిగతంగా మాట్లాడారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ తో కలసి మంత్రి నారా లోకేష్ సత్య సాయి ఎయిర్ పోర్ట్ నుంచి బెంగళూరుకు తరలి వెళ్లారు. నారా లోకేష్ కు జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలు ఘనంగా వీడ్కోలు పలికారు.




# తల్లిదండ్రుల పాత్రే కీలకం

- ముంటిమడుగు శ్రీనివాసరెడ్డి
- కేజీబీవీలో నాణ్యమైన విద్య... ప్రిన్సిపల్ నాగసత్య
- ఉత్సాహంగా కేజీబీవీలో మెగా పేరెంట్స్ డే



**గార్లదిన్నె జులై 10 మనంన్యూస్ :** పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపా ధ్యాయులు చెప్పే చదువు ఒక్కటే ప్రామా ణీకం కాదని, తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా కీలకమని మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా పాఠశాల నందు మెగా పేరెంట్స్ 2.0 కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ ముట్టిమడుగు శ్రీనివాస్ రెడ్డి , గాండ్ల విశాలాక్షి, ఎంపిడి యోగానంద రెడ్డి ఎంఈఓ తారక్ చంద్ర నాయక్ , హాజరయ్యారు. పాఠశాలలో ముగ్గులు పోటీలు తాడులాగుడు పోటీలు నిర్వహించారు. ముగ్గులు పోటీల్లో గెలుపొందిన మహిళలకు ప్రథమ ద్వితీయ బహుమతులు 1000 రూపాయలు, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న అందరికీ 500 రూపాయలను బహుమతిగాముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి అందించారు . అనంతరం ఎంఈఓ తారక చంద్రనాయక్ ఎంపీడీవో యోగానంద రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠశాలలో బోధనతో పాటు నైతిక జీవనానికి అవసరమైన అంశాలను బోధించాలన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగ సత్య మాట్లాడుతూ... మా పాఠశాలలో ఉపాధ్యాయులు ఎంత మెరుగ్గా బోధించినప్పటికీ తల్లిదండ్రులు అందించే సహకారం, ప్రోత్సాహం వల్లనే పిల్లల జీవితాల్లో మార్పు వచ్చే అవకాశం ఉం టుందన్నారు. పిల్లల చదువే అస్తులు, అంతస్తులుగా తల్లిదండ్రులు భావించాలని ప్రిన్సిపాల్ నాగ సత్య పేర్కొన్నారు. పిల్లల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించడం వల్ల పిల్లలు, తల్లిదండ్రులు, యాజమాన్యం మధ్య సమన్వయం ఉంటుందన్నారు. అలాగే మూడుదశాబ్దాలుగాతమపాఠశాలమెరుగైన రీతిలో విద్యాబోధన సాగిస్తుందని, దీనికి పిల్లల తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహం మరువరానిదన్నారు. ఈ కార్యక్రమంలో గేట్ కృష్ణారెడ్డి చంద్రశేఖర్ నాయుడు గుత్తా హరి , పిటి నందిని , ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# గుత్తి పాఠశాలలలో తల్లికి వందనం కార్యక్రమం

**గుత్తి రూరల్ జులై 10 మనంన్యూస్ :** గుత్తి పట్టణం యందు పలు పాఠశాల లలోవిద్యార్థులతల్లితండ్రులతోఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం కార్యక్ర మంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ శాఖ ఛైర్మెన్ వెంకటశివుడుయాదవ్, మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ తల్లికి వందనం కార్యక్రమం షెడ్యూలు కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, తల్లి తండ్రులకు వివిధ ప్రతిభ కార్యకలాపాల్లో పాల్గొనిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు విద్యకు పెద్దపీఠగా విద్యార్థులకు సూచనలుగా తల్లికి వందనం కార్యక్రమం ద్వారా లబ్ది పొందిన నిధి, భవిష్యత్తులో రేపటి దేశ అభివృద్ధి లో విద్యార్థులది ముఖ్య పాత్ర అన్నారు. అదే విధంగా తల్లితండ్రులకు, విద్య చెప్పిన గురువులకు, పాఠశాలలకు మంచి పేరు తీసురావలని గురు పౌర్ణమి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రశస్తకుమారి, ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ సుంకన్న,పద్మవాని హై స్కూల్ ప్రిన్సిపల్ మహబూ భాషా, అధ్యాపకులు,గుత్తి టి.డి.పి అధ్యక్షుడు యం.కె చౌదరి, హాస్పిటల్ కమిటీ చైర్మన్ చికెన్ శీనా, మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ పవన్ యాదవ్, శ్రీపురం సర్పంచ్ లింగమయ్య,టిడిపి నాయకులు,కార్యకర్తలు, విద్యార్థులు, తల్లితండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సమాజంలో మనిషి విలువ పెంచేశక్తి చదువుకు మాత్రమే ఉంది

▪ పేదరికం నుండి బయటపడేసే ఏకైక ఆయుధం విద్య ▪ గురువులు తల్లిదండ్రులను గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యత ▪ ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎం ఎస్ రాజు

▪ ప్రభుత్వం అందించే సదుపాయాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి ▪ తల్లిదండ్రులు విధిగా పాఠశాలలకు వెళ్లి పిల్లల గురించి ఆరా తీయాల్సిందే



**మడకశిర,జులై 10,మనంన్యూస్:** సమాజంలో మనిషి విలువలు పెంచే శక్తి చదువుకు మాత్రమే ఉందని,పేదరికం నుండి బయట పడేసే ఏకైక ఆయుధం విద్యమాత్రమేనని ఎమ్మెల్యే,టీటీడీ పాలక మండళి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు.మడకశిర పట్టణంలోని ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాలలో గురువారం మెగా పిటిఎం 2.0 పేరెంట్స్,టీచర్స్,విద్యార్థులు సమావేశంనిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాజుతో పాటు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,తదితరులు హాజరయ్యారు.ఈసందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూ సమాజంలో మనిషి విలువ పెంచేశక్తి చదువుకు మాత్రమే ఉంటుందని,పేదరికం నుండి బయట పడేసే ఏకైక ఆయుధం విద్య ఒక్కటేనన్నారు.గురువులు,తల్లీ తండ్రులను గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యత నన్నారు.ప్రభుత్వం అందించే సదుపాయాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం



చేసుకోవాలన్నారు.తల్లీ తండ్రులు విధిగా పాఠశాల లకు వెళ్లి తమ పిల్లలు గురించి ఆరా తీయాల్సిందేనని అయన పిలుపునిచ్చారు. వసతి గృహాలలో పిల్లలకు పెట్టే ఆహారం నాణ్యతతో ఉండాలని ఈ విషయంలో మాత్రం రాజీ పడకూడదని సూచించారు.సమాజంలో ఒక వ్యక్తి విలువ, వారి కుటుంబం విలువను పెంచే శక్తి కేవలం చదువుకు మాత్రమే ఉందని, అందుకే ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుకోవాలన్నారు.మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఏదో ప్రభుత్వ లెక్కల కోసం నిర్వహించడంకాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యా శాఖమంత్రినారా లోకేష్ ల ప్రత్యేక చొరవతో పేదపిల్లలకు ప్రభుత్వపాఠశాల ద్వారా నాణ్యమైన విద్య, సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్న విషయం తెల్సిందేనన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా, ఏపీ ఉమ్మడిరాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను సిఎం,విద్య శాఖ మంత్రిలుప్రవేశపెట్టారన్నారు.దీనిద్వారావిద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులను అనుసంధానం చేసి, విద్యార్థుల పురోగతి, వారికి బంగారు బాటలు నిర్మించడానికి ఒక వారధిలా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంనకు ప్రపంచ రికార్డు స్థాయిలో 2.3కోట్ల మంది పాల్గొనడం జరిగిందని అయన తెలిపారు. గురువుల గౌరవం పెంచేలా ప్రభుత్వం చర్యలు చర్యలు చేపట్టడం హర్షించ దగ్గ విషయమన్నారు. పురాణాలు, ఇతిహాసాలు గురువులను దైవంగా పేర్కొంటున్నవిషయం తెల్సిందే నన్నారు. ఉపాధ్యాయుల కోసం గతంలో ఉన్న యాప్ లు అన్నింటినీ రద్దు చేసి, కేవలం ఒకే యాప్ ను తీసుకొచ్చి ఉపాధ్యాయులపై పని భారాన్ని తగ్గించిందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య గౌరవమర్యాదలను పెంచిపోషించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పాఠ్యాంశాలలోనూ గురువుల, తల్లిదండ్రులు, మహిళలు, సమాజం పట్ల గౌరవ మర్యాదలు పెంచేలా ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చిందని అయన గుర్తు చేసారు.ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే ఏకైక ఆయుధం విద్య ఒక్కటేనన్నారు.వ్యవసాయ కూలీలు, రోజువారి కూలీలు, చేతివృత్తిదారుల కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులందరూ ఒకేఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. పేదరికంలో ఉన్న కుటుంబాలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లే ఏకైక ఆయుధం విద్య మాత్రమే నన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన యూనిఫాం, బూట్లు, బ్యాగు, పుస్తకాలు అన్నీ అందిస్తోందన్నారు. మధ్యాహ్నం నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తోందన్నారు. విద్యార్థులు కేవలం జాగ్రత్తగా చదువుకుంటే మీతో పాటు మీ కుటుంబాన్ని కూడా ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లగలుగుతారన్నారు. ఫలితంగా మీ కుటుంబం పరువు ప్రతిష్టలు సమాజంలో పెరుగుతాయన్నారు. పదిమందికి మీరు ఆదర్శంగా నిలుస్తారన్నారు. చదువుతో పాటు మంచి నడవడిక నేర్చుకోవాలని అయన హితోపదేశాలుచేసారు.ప్రభుత్వపాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలల్లో చదివే విద్యార్థులందరూ తప్పకుండా గుర్తుపెట్టుకోవాల్సిన అంశం క్యారెక్టర్ నన్నారు. ప్రతివిద్యార్థి మీ వ్యక్తిగత నడవడిక ఎలా ఉందో ఎప్పటికప్పుడు సరిచూసుకోవాల న్నారు. మీ మాట, మీ చూపు, మీ నడక, మీ ప్రవర్తన ఎదుటివారు మెచ్చేలా ఉండాలన్నారు. ఉపాధ్యాయుల నుండి ఉత్తమ లక్షణాలను పుణికిపుచ్చుకోవాలన్నారు. సమాజం మెచ్చేలా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు తయారు కావాలన్నారు. వయస్సు ప్రభావంతో వచ్చే కోరికలకు దూరంగా ఉండి, చదువుపై పూర్తి శ్రద్ధ పెడితే మీరు తప్పకుండా ఉన్నతస్థానానికి వెళతారన్నారు. ప్రభుత్వం అండతో బాగా చదివి ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థాయికి వెళ్లాలని అప్పుడు మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు, సమాజం గర్వపడుతుందన్నారు.నెలకు రెండుసార్లు పాఠశాల, కళాశాల లను సందర్శిస్తానని అయన తెలిపారు. అదే



విదంగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను నెలకు రెండుసార్లు నేను తప్పకుండా విజిట్ చేస్తానన్నారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, వసతులు సక్రమంగా ఉన్నాయో లేదో ఆరా తీస్తానన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఎలా చదువుతున్నారు? మంచిగా ప్రవర్తిస్తున్నారా, లేదా? గురువుల పట్ల గౌరవమర్యాదలతో ఉంటున్నారా,లేదా?అనేవిషయాలనుకూడా ఆరాతీస్తానన్నారు. తల్లిదండ్రులు కూడా తప్పకుండా మీ పిల్లల చదువు,ప్రవర్తనస్కూళ్లలోఎలాఉన్నాయో ఉపాధ్యాయులను ఆరా తీయాలి. ఇంటికి వచ్చిన పిల్లలకు సెల్ ఫోన్లు ఇచ్చి చెడగొట్టకుండా జాగ్రత్తపడాలన్నారు. అదేవిధంగా స్కూల్లో ఇచ్చిన హోం వర్కులు సక్రమంగా చేస్తున్నారో లేదో సరిచూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఎంతైనా ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఎమ్మెల్యే మనస్ఫూర్తిగా కాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండలవిద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాస్ భాస్కర్, అర్బన్ సీఐఎస్నగేష్ బాబు, కళా శాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతులను నిలువునా మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న రైతులు ▪ వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం ▪ ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ నేతలు



**అనంతపురం, జూలై 10, మనంన్యూస్ :** ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలువునా మోసం చేస్తున్నాయని ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున, రాష్ట్ర అధ్యక్షులు బాలగొండ శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పవన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీనాయకులుమాట్లాడుతూ హంద్రీనీవా కాలువ ప్లాస్టింగ్ పనులు నిలిపివేసి కాలువ వెడల్పు చేయాలని, పదివేల క్యూసెక్కులతో పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు. అలాగే శ్రీశైలం ప్రాజెక్టు నుండి నీరు వృథాగా పోతున్నాయని, వాటిని రైతులకు అందించేందుకు కృషిచేయాలన్నారు.రైతులఏపంట వేసిన గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులు ఎన్ని పంటలు పండిరచినా సరైన ధర లేక పేదవాడిగానే రైతు మిగిలిపోతు న్నారన్నారు.అలాగేవిద్యాసంస్థలవల్లవిద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లా పీడిస్తున్నాయి. అధిక ఫీజులు కట్టలేకఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అరాచకాలును ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, కరెంట్ ట్రూ అప్ ఛార్జీలు తొలగించాలని, సేకీ తో ఒప్పందం రద్దు చేయాలన్నారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కాకుండా నిలుపుదల చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించి సెయిల్‌లో కలపాలన్నారు.

వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాం.వచ్చే ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ పోటీ చేస్తుందనిఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ నాయకులు పేర్కొన్నారు. తమకు ప్రజల సహకారంఉండాలని కోరారు. పార్టీ అధికారంలోకి వస్తే జమిలి ఎన్నికలు నిర్వహణ ప్రతిపాదన రద్దు చట్టం చేస్తామని, కేంద్ర దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ లను రద్దు చేస్తామని, నీటి పారుదల, సాగునీటికి అవసరమయ్యే కాలువలు, డ్యామ్‌లు, ప్రాజెక్టుల నిర్వహణ, రోడ్డు, రైలు మార్గాలకు అటవీశాఖ అనుమతులు అవసరం లేకుండా చట్టం తెస్తామన్నారు. ప్రతి గ్రామంలో 40 అడుగులు వెడల్పు తారు రోడ్డుతో దేశం మొత్తానికి అనుసంధానం అయ్యేలా రోడ్లను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మిస్తామని, 500 ఓటర్లు ఉన్న ప్రతి గ్రామాన్ని ఒక పంచాయతీగా తీర్చిదిద్ది సర్పంచ్, పంచాయతీ రాజ్ వ్యవస్థను తీర్చిదిద్దుతామన్నారు.

## శాసనకోట ఉన్నత పాఠశాలలో ఘనంగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

**పెనుకొండ/పరిగి జులై 10 (మనం న్యూస్):** స్థానిక నియోజక వర్గంలో పరిగి మండలం శాసన కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ మూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలు చేసిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలతి, పాఠశాల కమిటీ చైర్మన్ హనుమంతు, విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది డి లక్ష్మీనారాయణ, నరసప్ప, షేక్షావలి, పాండురంగప్ప, శ్రీనివాసులు, పూర్ణిమ, రోహిణి, లోకేశ్వరి, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా పాఠశాల తల్లితండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం

**అనంతపురం, జూలై 10, మనంన్యూస్ :** రుద్రం పేట ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమంగళి అధ్యక్షన మెగా పేరెంట్స్, ఉపాధ్యాయులసమావేశంఘనంగానిర్వహించడంజరిగినది. ఈ కార్యక్రమానికి పిల్లల తల్లితండ్రులు, పాఠశాల కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, మెడికల్ సిబ్బంది, సామాజిక వేత్తలు, దాతలు అందరూ కలిసి పండుగ వేడుకలా నిర్వహించు కోవడం జరిగినది. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు అన్నింటినీ పూర్తిగా వివరించడంజరిగినది. ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం శశికళ మాట్లాడుతూ.. పిల్లలు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకుకృషిచేయాలని, పాఠశాలకు వసతి సౌకర్యం తక్కువ ఉన్నదని గ్రామస్తులుఅందరూ కలిసి తరగతి గదులు కొరతను తీర్చాలన్నారు. తల్లులకు మ్యూజికల్‌చైర్స్,ముగ్గులపోటీలునిర్వహించిగెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగినది. గ్రామ పెద్దలు శ్రీనివాస రెడ్డి, కుమార నాయుడు, వెంకట రమణనాయక్‌పాఠశాలఅభివృద్ధికి తప్పక సహకరిస్తామని చెప్పారు. ఇందులో భాగంగా పిల్లలకు స్పోర్ట్స్ కిట్,పాఠశాలకు డ్రమ్స్, మైక్ సెట్ అందిస్తామని తెలిపారు. లాయర్ శ్రీమతి శశికళ ప్రతి సంవత్సరం పదవ తరగతిలో మొదటి మూడు స్థానాలు పొందిన వారికి పది వేల రూపాయలు నగదు బహుమతి ప్రకటించారు. అలాగే సామాజిక వేత్త కోటేశ్వరమ్మ పిల్లలకు స్పోర్ట్స్ మెటీరియలును ఇస్తానని ప్రకటించి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. వారికి హెచ్ ఎం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం సుమంగళి,శశికళ,పాఠశాలఉపాధ్యాయులుగురివిరెడ్డి,శ్రీరవీంద్ర రెడ్డి, తిప్పయ్య,ఓబులపతి, అశ్వత్థకుమార్, రమణా రెడ్డి, వేణు శ్రీ విద్య, పద్మావతి, శారదా, లావణ్య పిల్లలు తల్లితండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# ‘నారాయణ’లో మెగా పిటిఎం విజయవంతం

✦ తల్లిదండ్రులకు సాదర స్వాగతం పలికిన కాలేజీ సిబ్బంది ✦ నారాయణ జూనియర్ కళాశాల ఆత్మీయతపై ఆనందం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు



**అనంతపురం జిల్లా 10 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం గురువారం అనంతపురం లోనిసాయినగర్‌లోఉన్ననారాయణజూనియర్ కళాశాలలో విజయంవంతంఅయ్యింది. కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కాలేజీ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులకు సాదర స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోర్ డీన్ బద్రీనాథ్ పర్యవేక్షణలో ప్రిన్సిపల్ శ్రీధర్ బాబు, వైస్ ప్రిన్సిపల్‌బి.ఎల్‌నరసింహమూర్తికార్యక్రమానికి హాజరవ్రతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు అత్యుత్తమ సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంపైహాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీన్ బద్రీనాథ్ మరియు వక్తలువిద్యార్థులతల్లిదండ్రులనుఉద్దేశించి ప్రసంగించారు. దీని మరియు వక్తలు మాట్లాడుతూపాఠశాల అనేది విద్యను అందించే దేవాలయం, ఈ ఆధునిక దేవాలయాలను రక్షించుకునే బాధ్యత మన అందరిదీ అన్నారు. ఈ స్థాయిలో తల్లితండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్న విద్యా శాఖ మంత్రి లోకేష్ ప్రతిభను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. తల్లితండ్రుల తర్వాత ఉపాధ్యాయుడినే ఆరాధించటం మన సంప్రదాయం అని కోర్ డీన్ బద్రీనాథ్ అన్నారు. గురు పౌర్ణమి రోజున రాష్ట్ర వ్యాప్తంగా 61 వేల పాఠశాలల్లో 2.28 కోట్ల మందితో ఈ సమావేశం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కుటుంబంలో ఉన్న ప్రతీ పిల్లవాడినీ చదివించాలనే లక్ష్యంతో ప్రభుత్వం తల్లికివందనం పథకాన్ని అందరికీ వర్తింప చేసిందన్నారు. కుటుంబంలో ఎంతమంది ఉన్నా వారందరికీ ఈ పథకాన్ని అందించి ఆ కుటుంబాల్లో ప్రభుత్వం వెలుగులు తెస్తోందన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ మంత్రిగా లోకేష్ ఉండడం ఆంధ్రప్రదేశ్ లోని తల్లిదండ్రులు చేసుకున్న అదృష్టం అన్నారు. నెల్లూరులోని ఓ ప్రభుత్వ పాఠశాలలో సీట్లు ఖాళీలేవని నోవేకెన్సీ బోర్డు పెట్టడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు మెరుగుపడి ఉన్నాయన్నడానికి నిదర్శనం అన్నారు. నాణ్యత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 లో 2.28 కోట్ల మంది హాజరైనట్లు సోషల్ సోషల్ మీడియా ద్వారా తెలిసిందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గిన్నీస్ రికార్డు సాధించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. తల్లిపేరిట ప్రతీ విద్యార్థి ఒక మొక్క నాటేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు శాలివాహన (మ్యాథమెటిక్స్), ఓబులంపల్లి సుబ్రహ్మణ్యం (మ్యాథమెటిక్స్), కర్రెద్దుల రాముడు (కెమిస్ట్రీ), నల్లమల్లి నాగేంద్రబాబు (మ్యాథమెటిక్స్), ఉప్పర సోమశేఖర (ఫిజిక్స్), యనమల సుబ్బారావు (బొటని), గుడి నాగేంద్ర నాయుడు (కెమిస్ట్రీ), తప్పిల రాజేశ్వరి (జువాలజీ), బండారి వెంకటప్ప (ఫిజిక్స్), గోటూరి సునీల్ (సాంస్క్రిట్), దూదేకుల కురుశుద్ బేగం (మ్యాథమెటిక్స్), సప్పిడి పూజిత (మ్యాథమెటిక్స్), దేవరకొండ జగన్నాథ్ (మ్యాథమెటిక్స్), సి.నాగ పెద్దయ్య (మ్యాథమెటిక్స్), మంగు మనోహర్ కృష్ణ (ఇంగ్లీష్), గోవిందరాజులు (బోర్డ్ క్లర్క్), చెన్నకేశవులు (ఏవో), తుమ్మీ సాయి విజయ్ (కంప్యూటర్ ఆపరేటర్), మోడిపల్లి వెంకటేశులు (అకౌంటెంట్), తలారి కృపానంద (ఫ్లోరించార్జ్), డేవిడ్ (అటెండర్), బంగి బేబీ హరిణి (ఫ్రంట్ ఆఫీసు ఎగ్జిక్యూటివ్) తదితరులు పాల్గొన్నారు.











## క్రమశిక్షణతో విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలి

**హిందూపురం జులై 10 (మనంన్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా.పి.టి.ఎమ్) ఏర్పాటు చేయాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాను సారం ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో హిందూపురం శాసన సభ్యులు పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలో ఎంజిఎం పాఠశాల, నారా యణ పాఠశాలడాక్టర్‌బి.ఆర్.అంబేద్కర్‌గురుకులంలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యా యుల ఆత్మీయ సమావేశానికి ప్రత్యేక అతిథులుగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిల్లల చదువుల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని, పాఠశాల ప్రారంభంలోనే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు, బెల్ట్ మరియు బూట్లు కిట్ పంపిణీ చేసిందని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమశిక్షణతో తమ చదువులను దగ్గరుండి శ్రద్ధగా చందివించినప్పుడే, విద్యార్థులు జ్ఞానాన్ని సంపాదించి, నైపుణ్యాలను నేర్చుకోని, సమాజంలో మంచి పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. విద్యార్థులే దేశానికి భవిష్యత్తు, మరియు వారి అభివృద్ధి సమాజానికి చాలా ముఖ్యమని, పిల్లలు భవిష్యత్తులో అత్యున్నత స్థాయిలో స్థిరపడాలని తెలియజేశారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులకు మొక్కలను బహుకరించి, ప్రతిసంవత్సరంతమపిల్లల పుట్టినరోజు సందర్భంగా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగనాయకులు, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, ఎంఈఓలు గంగప్ప, ప్రసన్న లక్ష్మీ, విద్యాకమిటి చైర్మెన్లు, ఉపాధ్యాయునీ ఉపాద్యా యులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యారంగంలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులు ఎంతో అద్భుతం

– మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొని, కళాశాల కాంపౌండ్ గోడ ఏర్పాటుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ




**గార్లదిన్నె జులై 10 మనం న్యూస్ :** నార్పల మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల యందు మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ లో ఆర్.డి.ఓ. కేశవనాయుడు తో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కళాశాల ప్రహరీ గోడ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తేవడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి బిడ్డ విద్యాభ్యాసం చేయుటకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం ఆర్థిక సహాయం తల్లి బ్యాంక్ ఖాతాలో వేయడం జరిగింది. వసతి గృహాలు, పాఠశాల, కళాశాలలకు సన్న బియ్యం సరఫరా చేసి, నాణ్యమైన ఆహారాన్ని శ్రీమతి డొక్కా సీతమ్మ పేరు మీద భోజన పథకం అందించడమైనదని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలనేసంకల్పంతోఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం నెలకొల్పేందుకు మెగా పీ.టీ.యం. కార్యక్రమం నిర్వహించడంతో ప్రాథమిక పాఠశాలనుండిజూనియర్‌కళాశాలలవరకు కూటమిప్రభుత్వంలో పండుగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఒక్కరోజుసమయంకేటాయించి, ఉపాధ్యాయులుతో పిల్లల చదువుల విషయంలో ఎదుర్కొంటున్న పలు విషయాలుతెలిపి,సహాయసహకారాలు అందివ్వాలని కోరారు. ఆ తర్వాత చదువులో మరియు తల్లికి వందనం మీద వ్యాసరచన పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థులు కు బహుమతులు అందజేశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం కింద పిల్లలతో కలిసి భోజనం చేశారు.





## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ

**బొమ్మనహాల్ జులై 10 మనం న్యూస్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు ఏమేరకు చేరుతున్నాయో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్వయంగా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సుపరిపాలనలో తొలి యేడాది కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కళ్ళహొాల గ్రామంలో పర్యటించారు. ఈ మేరకు ఆ గ్రామం లో ఇంటింటికి వెళ్లి పింఛన్, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనం తదితర పథకాలపై ఆరా తీసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది అన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా తమకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందలేదని చెబితే.. వెంటనే సంబంధిత అధికారులతో అందుకు కారణాలపై ఆరాతీస్తు న్నారు. నిజమైన లబ్ధిదారులు సాంకేతిక, ఇతరత్ర కారణాలతో అందకపోతే వెంటనే వారికి తదుపరి తప్పకుండా అందాలనిఅక్కడికక్కడే ఆదేశిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలమేరకు అందుకుంటే ఆ విషయాన్ని వివరిస్తున్నారు. సుపరిపాలనతో చేపట్టిన పథకాలు గురించి ప్రచురించిన కరపత్రాలను ప్రజలకు అందచేస్తూ... పేదరికంలేని సమాజ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలియ చేస్తున్నారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వాన్ని ఆదరించాలని, ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేసారు.. ఎమ్మెల్యే తమ ఇంటి వద్దకు వచ్చి యోగక్షేమాలు విచారించటం, పిల్లలను ఆప్యతగా పలకరిస్తున్నడటంపట్లప్రజానీకం సంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. ఈకార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆనందశ్రమంలో గురుపౌర్ణమి వేడుకలు

– ప్రముఖ వాస్తు పండిత్ ధనుంజయ స్వామికి ఘన సత్కారం



**మడకశిర,జులై,10,మనంన్యూస్:** రొద్దం మండలం,ఎల్ జిబి నగర్ లోని ఆనందశ్రమంలో గురువారం ప్రముఖ వాస్తు పండితులు, భూమానందశ్రమం వ్యవస్థాపకులు ధనుంజయ స్వామి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు జరిపి మహామంగళ హారతి,తీర్థ ప్రసాదం వినియోగించారు. ఆనందశ్రమం నిర్వాహకులు,ధనుంజయ స్వామి శిష్య బృందం,భక్తులు స్వామీజీకి గురుపూజాలో భాగంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాదపూజ చేసి స్వామీజీ ఆశీస్సులు పొందారు. శాలువాకప్పి,పూలమాలవేసిఘనంగా సన్మానించారు. అన్నసంతర్పణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కర్నాటక,ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి అధికసంఖ్యలో భక్తులు,శిష్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకీ సంఘం నాయకుడు ఆవుల శ్రీనివాస్ కుమారుడు కిరణ్ జన్మదిన వేడుకలు



**మడకశిర,జులై 10,మనంన్యూస్:** మడకశిర వాల్మీకీ సంఘం నాయకుడు ఆవుల శ్రీనివాస్ కుమారుడు కిరణ్ జన్మదిన వేడుకలను గురువారం రాత్రి వాల్మీకీ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. స్వీట్లుపంచి పెట్టారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు శ్రీ షిర్డి సాయి బాబా,శ్రీ వడిసలమ్మ,శ్రీ మారమ్మ,శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి,శ్రీ వెంకటేశ్వర స్వామి తదితరదేవాలయాలలో ప్రత్యేక పూజలు జరిపించి స్వీట్లు పంచి పెట్టారు. వాల్మీకీ సంఘం పెద్దలు,నాయకులు కిరణ్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషలతో,విద్యబుద్ధులతో దిన దిన అభివృద్ధి చెందుతు నిండు నూరేళ్లు ఆనందంగా వర్ధిల్లాలని దీవించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకీ సంఘం నాయకులు,బోయ సోదరులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్క్రీన్ అకాడమీ ద్వారా విస్తృత అవకాశాలు

SCREEN academy | Founder Patron LODHA FOUNDATION

**అనంతపురం, జులై 10 మనంన్యూస్:** సినిమాలో కొత్త ప్రతిభను ప్రోత్సహించటమే లక్ష్యంగా మార్గదర్శక లాభాపేక్షలేని కార్యక్రమం అయిన స్క్రీన్అకాడమీనిఇండియన్ఎక్స్ప్రెస్గ్రూప్,స్క్రీన్ప్రారంభించినట్లు ప్రకటించాయి. కేన్స్, ఆస్కార్ విజేతలు, గునీత్ మోంగా, పాయల్ కపాడియా, రెసుల్ పూకుట్టి,ప్రముఖస్క్రీన్రైటర్ అంజుమ్ రాజబలి వంటి వారు మార్గదర్శకులుగా తమ సేవలను అందిస్తున్న ఈ అకాడమీ, భారతదేశంలోని అగ్రశ్రేణి చలనచిత్ర సంస్థలతో కలిసి పనిచేయనుంది. లోధా ఫౌండేషన్ వ్యవస్థాపక పోషకుడు అభిషేక్ లోధా మద్దతుతో స్థాపించబడిన స్క్రీన్ అకాడమీ, వారి చలనచిత్రపాఠశాలలు నామినేట్ చేసిన విద్యార్థులకు ఏటా పోస్ట్ గ్రాడ్యుయేట్ ఫెలోషిప్లను అందిస్తుంది. దరఖాస్తు ప్రక్రియ కోసం డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ స్క్రీన్ అకాడమీ డాట్ ఓఆర్జి ని సందర్శించాలని కోరారు.

## విజయవాడ ధర్నాలో పాల్గొన్న వీరేంద్ర ప్రసాద్

**అనంతపురం జులై 10 మనం న్యూస్ :** పిడిఎస్యు ఆధ్వర్యంలో గురువారం విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా చౌక్ లో పాల్గొన్న అనంతపురం కమిటీ సభ్యులు మరియు మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర సహాయ కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్.




# బాగా చదివి మీ తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురండి





**అనంతపురం, జూలై 10 మనం న్యూస్ :**

ప్రైవేటు పాఠశాలల కంటే ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నాం.. వీటిని సద్వినియోగం చేసుకుని బాగా చదివి మీ తల్లిదండ్రులకు, మీ ఊరికి మంచి పేరు తీసుకు రావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మెగా పీటీఎం 2.0 కార్యక్రమాలు రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో జరిగాయి. కనగానపల్లి మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, రామగిరి మండల కేంద్రంలోని ఏ.పీ.మోడల్ పాఠశాల జూనియర్ కళాశాలలో జరిగిన పీటీఎం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. ఆమెకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలలో ఉన్న పరిస్థితులన్నీ పరిశీలించారు. ఆతర్వాత విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎంత మంది పిల్లల తల్లిదండ్రులు వచ్చారన్నది ఆరా తీశారు. పిల్లలకు సంబంధించిన ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. అలాగే రామగిరి మోడల్ స్కూల్లో వాటర్ ప్లాంట్ లేదని చెప్పగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 10రోజుల్లో ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే సీసీ రోడ్లు కూడా మంజూరు చేస్తామన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఆటల పోటీల్లో పాల్గొన్నారు. టగ్ ఆఫ్ వార్ లో ఎమ్మెల్యే సునీత తాడు లాగుతూ అందర్నీ ఉత్సాహపరిచారు. పాఠశాల, కళాశాల టాపర్స్ కి 5వేల నుంచి 2వేల వరకు నగదు బహుమతి ప్రదానం చేశారు. ఆటల పోటీల్లో భాగంగా విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు మొక్కలతో పాటు గ్రీన్ పాస్ పోస్టులను కూడా అందజేశారు. కనగానపల్లి కేజీబీవీలో ఉన్న పరిస్థితులపై ఎమ్మెల్యే సునీత ఒకింత అసహనం వ్యక్తం చేశారు. పిల్లల్లో

- చదివే బాధ్యత మీది.. ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది
- ఆడపిల్లల జోలికి వస్తే తిరగబడండి.. అండగా నేనుంటాను
- రాప్తాడు నియోజకవర్గంలో జరిగిన మెగా పీటీఎంలో పరిటాల సునీత
- ఆహ్లాదకర వాతావరణంలో సాగిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం
- కొందరు గైర్హాజరు కావడంపై, పాఠశాలల్లో నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే సునీత ఆగ్రహం

క్రమశిక్షణ తక్కువగా ఉందని.. ఉపాధ్యాయులు కూడా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని చెప్పినా.. పట్టించుకోలేదన్నారు. ఇది వైసీపీ ప్రభుత్వం కాదని.. ఇక్కడున్నది ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నది గుర్తుంచుకోవాలన్నారు. విద్య కోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉందని అదే సమయంలో నిర్లక్ష్యంగా ఉంటే సహించేది కూడా ఉండదన్నారు. మరోవైపు తల్లిదండ్రుల సమావేశం ఉందని ముందస్తుగానే సమాచారం ఇచ్చినా కొందరు హాజరు కాకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. మీ పిల్లల భవిష్యత్ కోసం ఏడాదిలో ఒక్క రోజు కేటాయించలేరా అని ప్రశ్నించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పిల్లలు ఎలా చదువుతున్నారు, వారి నడవడిక ఎలా ఉంది, వారు ఎందులో రాణిస్తున్నారు ఇలాంటి విషయాలు తెలుసుకునేందుకు మెగా పేరెంట్స్ మీట్ పెట్టారన్నారు. ఇక్కడ ఎవైనా లోపాలు ఉంటే తెలుసుకోవచ్చని.. మీ పిల్లలను కూడా మార్చే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ 13వేల చొప్పున సాయం అందించారన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా కానుక కిట్లు కూడా అందజేశామన్నారు. అదే గత ప్రభుత్వంలో అన్నింటిపై జగన్ ఫోటో పెట్టుకుని రాజకీయం చేశారన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలన్న లక్ష్యంతోనే మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని డొక్కా సీతమ్మ పేరుతో సన్న బియ్యంతోనే భోజనం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడువిద్యార్థులుకూడాశ్రద్ధగా చదువుకోవాలన్నారు. మీ ధ్యాస చదువు, ఆటల మీద తప్ప మరే ఇతర వాటిపై ఉండకూదన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని.. మీతో ఎవరైనాతప్పుగాప్రవర్తిస్తే పాదరక్షలతోనే సమాధానం చెప్పాలని.. మీకు అండగా నేనుంటానన్నారు. రామగిరి మండలంలో ఇలాంటి ఒక సంఘటన జరిగితే వైసీపీ నాయకులు ఆ కుటుంబం గురించి గుచ్చి గుచ్చి చెబుతూ హింసించారన్నారు. అందుకే ఇలాంటి వాటికి అవకాశం ఇవ్వకుండా ఆడపిల్లలు ధైర్యంగాఉండాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా వారి మీద నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. కష్టపడి చదవడం మీ బాధ్యత అయితే.. మీరు చదివిన చదువులకు ఉద్యోగాలు కల్పించేబాధ్యతమాదిఅన్నారు. ఇందులో భాగంగానే రాప్తాడు ప్రాంతంలో రేమాండ్ పరిశ్రమ తీసుకొచ్చామని.. మండలానికి ఒకటి ఇలాంటివి తీసుకొస్తామన్నారు. విద్యార్థులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# మెగా పిటిమీట్ తో మెరుగైన ఫలితాలు

– విద్యావేత్త గొర్తి వెంకట్ ప్రశంస



**అనంతపురం జూలై 10 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మరింత మెరుగైన ఫలితాల సాధన కోసమే మెగా పేరెంట్ టీచర్ మీట్ 2.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు ప్రముఖ విద్యావేత్త, రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులు, కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు గొర్తి వెంకటస్వామి అన్నారు. గురువారం కక్కలపల్లి లో జరిగిన సభకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహిం చడం అభినందనీయమన్నారు. పాఠశాల విద్యా శాఖ తన రాష్ట్రవ్యాప్త పేరెంట్–టీచర్ ఎంగేజ ్మెంట్ ప్రోగ్రామ్ యొక్క రెండవ ఎడిషన్, మెగా పేటీఎం 2.0 కార్యక్రమం మెరుగైన సంసిద్ధత, భాగస్వామ్యాన్ని పెంచడానికి ఎంతగానో దోహద పడుతుందని గొర్తి వెంకట్ అన్నారు. ఈ కార్యక్ర మంఅందరినీకలుపుకొని, ప్రభావవంతంగా, విద్యా హక్కు చట్టం, 2009, జాతీయ విద్యా విధానం, 2020కి అనుగుణంగా ఉండేలా రూపొందించార న్నారు. మెగా పిటీఎమ్ 2.0 రాష్ట్రవ్యాప్తంగా 61,135 విద్యా సంస్థలలో నిర్వహించారని, 74.96 లక్షల మంది విద్యార్థులు, 3.32 లక్షల మంది ఉపాధ్యాయులు, 1.49 కోట్ల మంది తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు సహా 2.28 కోట్ల మంది పాల్గొన్నట్లు అంచనా ఉందన్నారు. సమగ్ర విద్యార్థుల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం ఈ చొరవ లక్ష్యమన్నారు. డిసెంబర్ 7, 2024న జరిగిన మొదటి మెగా పేటీఎం విజయవంతం అయిన తర్వాత, రాష్ట్రం ఈ చొరవను మరింత విస్తృతం చేయడం శుభ పరిణామమన్నారు. విద్యార్థుల విద్యా, సామాజిక వృద్ధిని వివరించే హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను ఉపాధ్యాయులు పంపిణీ చేశారని చెప్పారు. ప్రధానోపాధ్యాయుల నేతృత్వంలో జరిగే బహిరంగ సమావేశాలు పాఠశాల పనితీరు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి లక్ష్యాలను చర్చించాయన్నారు. అదనపు కార్యకలాపాలలో సరదా ఆటలు, కుటుంబ ఫోటో బూత్లు, గ్రీన్ పాస్పోర్ట్ కార్యక్రమం కింద "ఏక్ పెడ్ మా కే నామ్" (తల్లి పేరు మీద ఒక చెట్టు నాటండి)ప్రచారం హర్షణీయమన్నారు. సానుకూల పేరెంటింగ్, మానసిక ఆరోగ్యం, మాదకద్రవ్యాల వ్యతిరేకఅవగాహన, పిల్లల అభివృద్ధి వర్క్షాప్లపై సెషన్లుకూడానిర్వహించడం సత్ఫలితాలనిస్తుందన్నారు.. విద్యార్థులు లీప్ యాప్ ద్వారా మొక్కల పంపిణీ కోసం నమోదు చేసుకోవచ్చని గొర్తి వెంకటస్వామి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, జి. కృష్ణయ్య, జి. బయప్ప, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షురాలు టి. అనిలా, ఎంపీటీసీ ఓబులేసు, డీలర్ శివానంద, గ్రామ పెద్ద బి. నరసింహులు, పూర్వ విద్యార్థులు జి. దిలీప్ కుమార్, సుధాకర్, దాతలు బయప్ప, నారాయణ స్వామి, టీచర్స్ అలివేలమ్మ, నాగరత్నమ్మ, సుశీల, సౌజన్య, తల్లులు మారక్క, తిమ్మమ్మ, రేష్మ, లక్ష్మీదేవి, ఆదిలక్ష్మి, నారాయణమ్మ, అలాగే, గౌరీ, జయమ్మ, లోకేశ్వరి, మహేష్, తల్లిదండ్రులు, విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

# ఇంట్లో ఎంత మంది చదువుతున్న అందరికి తల్లికి వందనం అందించి విద్యకు పెద్ద పీట వేసింది ఈ ప్రభుత్వం

### ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం జులై 10 మనంన్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగారు. విద్యార్థులకు అందించే కిట్లకు గొప్ప వ్యక్తుల పేర్లు పెట్టడం చాలా గొప్ప విషయం డొక్కా సీతమ్మ పేరుతో నాణ్యమైన సన్న బియ్యంతో భోజనం ప్రభుత్వ బడుల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయుల చేత భోదన అందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 కు ప్రభుత్వ జూనియర్ కళాశాలకరణంచిక్కప్పప్రభుత్వఉన్నతపాఠశాలలో జరిగిన సమావేశానికిముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొనగా ఉపాధ్యాయులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు అక్కడే మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ప్రతి పాఠశాలల్లో పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరుగుతోందని రాష్ట్ర వ్యాప్తంగాదాదాపు2.90కోట్లమందిసమావేశంలో పాల్గొ న్నారని ఇది కూడా ఒక గిన్నీస్ రికార్డ్ అన్నారు రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అందించడం గొప్ప విషయం మంత్రి నారా లోకేష్ విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఎక్కడా కూడా రాజకీయరంగుపూయకుండా గొప్ప వ్యక్తుల పేరుతో నేడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యార్థులకు కిట్లు డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం అందిస్తు న్నారనిడీఎస్సీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేశారని త్వరలోనే ఫలితాలు కూడా రానున్నాయని విద్యార్థులకు మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు గ్రీన్‌పాస్‌పోర్టులు అందిస్తున్నారని విద్యార్థులకు వారంలో ఒక రోజు క్రీడలకు కేటాయిం చారని అందుకోసం ప్రతి పాఠశాలకు రెండు క్రికెట్ కిట్లు ఆగస్ట్ 5నిక్ అందిస్తామని తెలిపారు.గత ప్రభుత్వం నాడు నేడుపేరుతో ఎక్కడపడితే అక్కడభవనాలుఅర్ధాంతరంగాఆపేశారనిపాఠశాలల్లో సరైనటాయిలెట్లులేకుండాఉన్నాయనితెలుసుకునిచాలా పాఠశాలల్లోదాతలసహకారంతోనిర్మిస్తున్నామనితెలిపారు. కరణం చిక్కప్పప్రభుత్వఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన టాయిలెట్లనుఎమ్మెల్యేసురేంద్రబాబుపరిశీలించి విద్యార్థులు వారితల్లిదండ్రులతోకలసిమధ్యాహ్న భోజనంచేసి భోజనం నాన్యాతలోరాజీపడకుండాఅందరికిమంచిభోజనం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు తెలిపారు.

## ఎంఎం పాళ్యంలో వైభవంగా గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలు

### - దర్శనానికి పోటెత్తిన భక్తులు



**అగళి, జులై 10 మనంన్యూస్ :** మండల పరిధిలోని ఎంఎం పాళ్యం గ్రామ సమీపంలో వెలసిన పురాతన దత్తాత్రేయ స్వామి దేవాలయంలో గురువారం గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు.ఆషాడ మాసం గురు పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని స్వామి వారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ స్వామి మూలవిరాట్ కు అర్చకులు నాగరాజారావు చంద్రమౌళి వేకువజాము నుండే సుప్రభాత సేవ అనంతరం వివిధ రకాల అభిషేకాలు హెూమాలు నిర్వహించి రంగు రంగుల పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమాల అనంతరం మహా మంగళ హారతి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఉమ్మడి అనంతపురం సత్యసాయి జిల్లాలోనే మారుమూలన వున్న ఎం ఎం పాల్యం గ్రామంలో ప్రతీతి మహిమగల శ్రీ సద్గురు దత్తాత్రేయ స్వామి దేవాలయం ఉండడం విశేషం.ఈ దేవాలయంలో పవిత్రమైన దేవతావృక్షాలు ఔదుంబర, రావి, జువ్వి, మర్రి,వేప, బిల్వ, తులసి,తదితర వృక్షాలు ఉండడం వలన దత్తాత్రేయుడితో పాటు వీటిని పూజించడం ద్వారా పుణ్యఫలం లభిస్తుందని భక్తుల నమ్మకం,కావున దర్శనం కోసం భక్తులు వందలాదిగా తరలివచ్చారు.ఉదయం నుండి భక్తులుభజనలుచేస్తూదత్తాత్రేయస్వామిని దర్శించుకున్నారు.ఆలయ ధర్మకర్తలు ప్రకాష్, రాధాకృష్ణ, బాలాజీ,నవీన్,వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకోసంఅన్నదానంఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వైభవంగా మెగా పిటీఎం




**సోమందేపల్లి టౌన్ జూలై 10 మనం న్యూస్ :** మండలంలోని చాలుకూరు జడ్పీఉన్నతపాఠశాలలోగురువారంమెగాపిటీఎంను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగాతల్లిదండ్రులకుపూలుచల్లిపాఠశాలఅధ్యాపకులు ఆహ్వానించారు. వారితో వారి పిల్లల అభ్యసన పరి స్థితులపై చర్చించారు. సమావేశంలో గ్రామ పెద్దలు చారు కీర్తి తదితరులు మాట్లాడారు.తల్లులకు రంగోలి పోటీలు, తండ్రులకుటాగ్ఆఫ్వార్ పోటీలను,పిల్లలకు వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగప్ప, జవాజి నాగరాజు, శివప్ప,రవీంద్రారెడ్డి,కుమార్‌నాయక్,శ్రీరాములు,సుబ్బారెడ్డి,ఉషశ్రీ, జయమ్మ, మారుతి శబిన్ తాజ్,ప్రమీలమ్మ లతోపాటు, టిడిపి నాయకులు భాను కీర్తి, స్కూల్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా తల్లిదండ్రుల మెగా ఆత్మీయ సమావేశం

**కుందుర్పి,జూలై 10,మనం న్యూస్:** అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప ఆధ్వర్యంలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ 2.0 కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు తిమ్మప్ప మాట్లాడుతూ విద్యార్థుల విద్య వికాసం, వివిధఅంశాలతోవారిపురోగతిపై ఆయా తరగతుల ఉపాధ్యాయులతో విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించడానికి వేదిక ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరై తమ పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో సరదాగా గడుపుతూ వారి వ్యక్తిత్వ వికాసానికి, విద్యాభ్యాస అంశాలపై తగిన సలహాలు సూచనలు అందించిన వ్యక్తులకు, తమ విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ హసీనా అత్తావుల్లా, దాతలు గ్రామ పెద్దలు కర్తనపర్తి రామాంజినేయులు, ఛైర్మెన్ చిరంజీవి, ఎంపీటీసీ కెంచమ్మ, వైస్ ఛైర్మెన్ పద్మక్క మారుతి, మాజీ సర్పంచ్ ఓబులేష్, డీలర్ వీరుపాక్షి, మాజీ డీలర్ రామాంజినేయులు, టిడిపి గ్రామ కన్వీనర్ ఈరన్న, జానాంపల్లి వీరాంజి, ఫీల్డ్ అసిస్టెంట్ హనుమంత రాయుడు,తల్లితండ్రులుమర్రిస్వామి, అనురాధ జయచంద్ర, ఫక్రుబీ, రాజేశ్వరి, ఉష, అనుమక్క పర్వీనా, పద్మక్క, కమిట సభ్యులు పాల్గొని మొక్కలు నాట్టడం, ఫోటో బూత్, ముగ్గులు పోటీ, తగ్గాఫ్ వార్, విజేతలకు బహుమంతులు అందుకొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప, ఉపాధ్యాయులు లక్ష్మన్న, జయశ్రీ, రేణుక, జయలక్ష్మి, అనసూయ, నళిని, సుగుణ అజెన్సీ ధనమూర్తి, అటెండర్ అంజి, పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రిని కలిసిన జర్నలిస్టులు

### - త్రిసభ్య కమిటీ వేసినందుకు సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు

**పుట్టపర్తి జూలై 10 మనం న్యూస్ :** సత్య సాయి జిల్లా పర్యటనలో భాగంగా పుట్టపర్తికి విచ్చేసిన సీఎం చంద్రబాబును ఏపీడబ్ల్యుజే ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలసిజర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ వేసినందుకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు జర్నలిస్టుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సత్య సాయి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు తో పాటు , ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఇంటి పట్టాలు, స్వగృహాల నిర్మాణాల సమస్య త్వరితగతిన పరిష్కరించడం తోపాటు సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా జర్నలిస్టుల భాగస్వాములకు బదిలీలలో స్పౌజ్ కోట సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కలిసిన వారిలో ఐజెయు నేషనల్ కౌన్సిల్ నెంబర్ అయ్యన్న గారి శ్రీనివాసులు, ఏపీడబ్ల్యూజే సత్యసాయి జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, కార్యదర్శి బాబు ఇతర జర్నలిస్టుల సోదరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మంత్రి సవితమ్మకు ఘనంగా సన్మానం

### గోరంట్ల మండల టిడిపి నాయకులు

**గోరంట్ల జూలై 10 మనం న్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ శాఖ మంత్రి సవితమ్మ ఆశీస్సులతోగోరంట్లమండలం పాల సముద్రం సింగల్ విండో అధ్యక్షులుగా బెల్లాల చెరువు చంద్ర (జయచంద్ర )ను నియమించినందుకుగాను గోరంట్ల మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి సవితమ్మ ను మరియు సవితమ్మ భర్త వెంకటేశ్వర రావు ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బెల్లాల చెరువు చంద్ర మాట్లాడుతూ.. పార్టీ కోసం నిరంతరం కష్టపడే నాయకులకు అధినాయకుడు చంద్రబాబు , లోకేష్ బాబు , మంత్రి సవితమ్మ కార్యకర్తలకు తగిన న్యాయం చేస్తారని, కార్యకర్తల్లో నాయకుల్లో పార్టీ పై నమ్మకం కల్పించే విధంగా తెలుగుదేశం పార్టీ ముందుకు వెళ్తుందని, సంతోషం వ్యక్తం చేస్తూ...నా మీద నమ్మకంతో నాపై ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర మంత్రి సవితమ్మ మరొకసారి ధన్యవాదాలు తెలుపుతున్నానని, పార్టీ కోసం పార్టీ కార్యకర్తల కోసంఅహర్నిశలుకష్టపడుతూపార్టీకి విధేయుడిని...నాకుఅప్పగించినవిధులను సక్రమంగా నిర్వహించి న్యాయం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



హాజరైన స్వాములు భక్త భజనబృందం

**అగళి,జూలై 10 మనంన్యూస్:** మండల పరిధిలోని నరసంబూది గ్రామంలో వెలసిన పురాతనశివాలయంలోఅర్చకులు వనమాలప్ప ఆధ్వర్యంలో గురువారం శ్రీ విశ్వ వసునామ సంవత్సరం ఆషాఢ శుద్ధ గురు పౌర్ణమి వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్త భజన బృందం పాల్గొన్నారు. మొదట శ్రీ సత్యానంద స్వామీజీ సమాధిని దర్శించుకుని భక్తులు పవిత్రమైన గాయత్రి మంత్రం అనంతరం భజన గీతాలను పాడారు. సందర్భంగా వేకువ జామునుంచి సుప్రభాత సేవ విశేష పూజా కార్యక్రమాలు ప్రారంభించారు.ఉదయం 5 గంటలకు ఈశ్వరుడికి కాకడ హారతి.ఉదయం 6: 30 నిమిషాలకు అభిషేకము. ఉదయం 8 గంటలకు స్వాముహిక పుష్పార్చన ఉ 8.30 గంటలకు శాంతి హెూమము. ఉ.9 గంటలకు. శ్రీ సత్యనారాయణ స్వామి పూజ,ఉ.11.గంటలకు ఉత్సవ విగ్రహం మాడవీధుల్లో ప్రాకార ఉత్సవం. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం.అనంతరం అన్న ప్రసాద వినియోగం చేపట్టారు.సా.6.00 గంటలకు సాయంకాల హారతి.రాత్రి 8:30 కు స్వామికి రాత్రికాల ఆరతి – (షేజ్ ఆరతి) తీర్థ ప్రసాద వినియోగం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్రమంలో వనమాలప్ప స్వామి చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు ప్రశంస నీయమన్నారు.సత్యానంద స్వామీజీ చూపిన మార్గంలో నడుస్తున్న భక్తులు ఇదే స్పూర్తితో ఆధ్యాత్మికత భక్తి మార్గంలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో స్వాములు, భజనబృందం, భగవద్భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# డాక్టర్ రాయల్‌కు నివాళి అర్పించిన తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం జులై 10 మనంన్యూస్ :**కళ్యాణదుర్గం పట్టణంలో సుపరిచిత డాక్టర్ రాయల్ స్వర్గస్థులయ్యారు అని తెలుసుకుని స్వగృహానికి వెళ్లి ఆయన భౌతికకాయానికిపూలమాల వేసి నివాళి అర్పించిన కళ్యాణదుర్గం వైఎస్ఆర్పిపి పార్టీ సమన్వయకర్త శ్రీ డాక్టర్ తలారి రంగయ్య సీనియర్ నాయకులు మాదినేని ఉమామహేశ్వర్ నాయుడు వైఎస్ఆర్పిపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ తిప్పేస్వామి లాయర్ హనుమంత రెడ్డి టౌన్ కన్వీనర్ ఐ సుధీర్ రూరల్‌కన్వీనర్ సూర్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు



# గుండెపోటుతో వృద్ధుడు మృతి



**కూడేరు జూలై 10 మనంన్యూస్** : కూడేరు మండలం గొ ట్టుకూరు గ్రామపంచాయతీ నందు ఉన్న బెరాక వృద్ధాశ్రమంలో వృద్ధుడు బుధవారం మృతి చెందాడు. గతవారం నుంచి అధికారులు బె రాక వృద్ధ ఆశ్రమాన్ని ఖాళీ చేయమని చెప్పడంతో. అక్కడ ఉన్న వృద్ధులు చావనన్న చస్తాం గానీ ఆశ్రమాన్ని ఖాళీ చేయము అని దీక్షకు కూర్చున్న విషయం తెలిసిందే. మరి అందులో ఉన్న వృద్ధుడు బుధవారం మరణించడం కూడేరు మండలవ్యాప్తంగాచర్చనీయంశంఅయింది.ఈ ఆశ్రమం లో ఎంతోమంది అనాధలు ఇతర ప్రాంతాలకు చెందిన అనాధలువాళ్లుఇక్కడఆశ్రమాన్ని పొందుతు న్నారు. జిల్లా కలెక్టర్ ఇక్కడ ఉన్న వృద్ధుల పరిస్థితిని చూసి దయ చూపాలని లేదంటేఇక్కడేమాప్రాణాలు అర్పించడం తప్ప వేరేదారిలేదు అని అనాధ వృద్ధులు కోరుకుంటున్నారు.

# కరువు నివారణకు శాశ్వత పరిష్కారం కనుగొందాం



– కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

**పుట్టపర్తి, జులై 10 మనం న్యూస్ :** రాయలసీమ జిల్లాల్లో కరువు నివారణకు శాశ్వత పరిష్కారం కనుగొందామని కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి పట్టణం, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని కరువు పీడిత జిల్లాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయగ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, రాష్ట్ర హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ కమిషనర్ కే.శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, అనంతపురం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూలు జాయింట్ కలెక్టర్ నవ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలలో కరువును శాశ్వతంగా పరిష్కరించాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు కలిసి కట్టుగా కూర్చుని ఆలోచన చేయాలని, అలాగే కేంద్రంతో కూడా కరువు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది ఆలోచించాల న్నారు. అధికారులు ఆయా జిల్లాల యంత్రాంగంతో కలిసి వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తమ ఆధ్వర్యంలో రూరల్ డెవలప్మెంట్, ఎన్ఆర్ ఈజీఎస్, వాటర్ షెడ్, తదితర వాటి కింద ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు, ఇతర శాఖలకు సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా తాము అందించడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని, ఎక్కడ ఎలాంటి లోపాలు ఉన్నాయి అనేది అధికారులకు క్షుణ్ణంగాతెలుసని,వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి, ఎలా అధిగమించవచ్చు అనేది కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వాన్ని కూడా భాగస్వామ్యం చేసి క్షేత్రస్థాయిలో కరువుకు శాశ్వత పరిష్కారం ఏ విధంగాతీసుకురావచ్చుఅనేదానిపై దృష్టి పెట్టాలన్నారు. ఇప్పుడు ఏం చేయాలి, రేపు, భవిష్యత్తులో ఏం చేయాలి, వచ్చే పదేళ్లకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. ఈ విషయం అధికారులు అంతా కలిసికట్టుగా కూర్చునితగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఏమైనా ఆలోచనలు ఉంటే తెలియజేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ మోడల్ తయారుచేసి కరువు నివారణకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కరువు నివారణ చర్యలపై దృష్టి పెట్టాలని, కేంద్రం కూడా ఇందుకు సహకారం అం దిస్తుందన్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలు, ఉద్యాన శాఖ పరిధిలో పరిస్థితులగురించితెలియజేశారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, రాష్ట్ర హార్టికల్చర్ అండ్ సిరికల్చర్‌కమిషనర్ కే.శ్రీనివా సులు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలలో కరువు పరిస్థితి, వివిధ పంటలసాగువివరాలు, ఇరిగేషన్ అంశాల గురించి ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. బుందేలండ్ రీజియన్ మాదిరిగా రాయలసీమ జిల్లాలకు కూడా ఆర్థిక సహాయం ప్రకటించాలని, సీమ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఈసమావేశంలో రాయలసీమ జిల్లాల వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు సిఫార్సులు చేయించుకునే రోజులు వస్తాయి




- గత ఐదేళ్లలో నాశనమైన విద్యా వ్యవస్థను మంత్రి లోకేష్ గాడిలో పెట్టారు
- మెగా పీటీఎం2.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- పండుగ వాతావరణంలో సాగిన మెగా పీటీఎం2.0 కార్యక్రమం
- సహపంక్తి భోజనాలు, విద్యార్థులతో ముచ్చట్లు, హామీలు, సెల్ఫీలతో సందడిగా గడిపిన ఎమ్మెల్యే

**అనంతపురం జులై 10 మనం న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు–ఉపాధ్యాయులు మధ్య మంచి సమాచారం సంబంధాలు ఉండాలని అందు కోసమే మెగా పీటీఎం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పీటీఎం 2.0 కార్యక్రమం పండుగ వాతావరణం లో జరిగింది. నగరంలోని కేఎస్ఆర్ జూనియర్ కళాశాల, శ్రీకృష్ణదేవరాయల మున్సిపల్ హై స్కూల్, కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పీటీఎం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. అక్కడ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ముచ్చటించారు. అలాగే పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు గురించి ఆరా తీశారు. పిల్లల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించి వారి మార్కులను ఆరా తీశారు. కొంతమంది విద్యార్థులకు మార్కులు తక్కువగా ఉండటంపై ఉపాధ్యాయులతో మాట్లాడారు. వచ్చే ఏడాదికి పిల్లలు మరింత మెరుగ్గా రాణించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి గ్రీన్ పాస్ పోర్టులను కూడా అందజేశారు. వాటి ఉద్దేశం గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పాలని ఎమ్మెల్యే సూచించారు. కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. కెఎస్ఆర్ కళాశాలలో విద్యార్థినుల చేత తల్లుల పాదాలకు పుష్పాలు సమర్పించి పాదాభివందనం చేయించారు. శ్రీ కృష్ణదేవరాయ పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్ ను సొంత ఖర్చులతో నిర్మిస్తామని హామీతో పాటు జూనియర్ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ హాస్టల్ కావాలని కోరగా కచ్చితంగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కాంపౌండ్ వాల్ లేదని చెప్పగా.. ఇందుకోసం నిధులు తెస్తామని చెప్పారు. ప్రతి పాఠశాలలో షైనింగ్ స్టార్ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ మెగా పీటీఎం కార్యక్రమం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందన్నారు. గత ఐదేళ్లలో విద్యావ్యవస్థ నాశనమైందని దీనిని ఛాలెంజింగ్ గా తీసుకొని మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారన్నారు. ఏడాది కాలంలోనే విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. నేడు పాఠశాలల్లోనూ, విద్యా బోధనా విధానంలో కూడా మార్పులు వచ్చాయన్నారు. గతంలో విద్యార్థులు చదువుకునే పుస్తకం వద్ద నుంచి తినే పదార్థం వరకు అన్నింటి మీద జగన్ ఫోటోలు కనిపించేవన్నారు. పబ్లిసిటీ పిచ్చితో విద్యార్థులను ఇబ్బందులు పెట్టారన్నారు. కానీ మంత్రి నారా లోకేష్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీదుగా విద్యా కానుక కిట్లు అందజేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎవరి ఫోటోలు లేకుండా పుస్తకాలు ఇతర సామాగ్రి అందజేసినట్లు చెప్పారు. మధ్యాహ్నం భోజనానికి సన్న బియ్యం కూడా అందిస్తున్నట్లు తెలిపారు.అనంతపురంనగరంలోని ఏడు ప్రాథమిక పాఠశాలలను అప్ గ్రేడ్ చేసినట్లు వివరించారు. తల్లికి వందనం పథకం పాఠశాల ప్రారంభమైన రోజే ఇవ్వడంపై ప్రతి తల్లి సంతోషంగా ఉన్నారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలకు ఉన్న అందరికీ ఈ డబ్బు అందిందన్న ఆనందం కనిపిస్తోందన్నారు. ఇది వారి పిల్లల చదువుకు ఎంతగానో ఉపయోగపడు తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుతం పరిస్థితులను చూస్తే రెండు మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు సిఫార్సులు చేయించుకునే పరిస్థితి వస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమాలలో అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడుగుర్రంనాగభూషణం, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, టిడిపి నాయకులు సాకే జయప్ప, కదిరప్ప, నెట్టెం బాలకృష్ణ, వడ్డే భవాని,రమాదేవి, కృష్ణం రఘు, చెరుకుతోట పవన్ కుమార్, ముస్తాక్ పాఠశాలల అధ్యాపకులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఎంతో దోహదం...

- విద్యార్థులు, తల్లిదండ్రులతో సందడిగా సెల్ఫీ గ్యాలరీ
- తల్లులకు పాదాభివందనం పూజలు చేసిన విద్యార్థులు
- ఘనంగా సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మెగా పీటీమ్
- తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం...
- మొక్కల నాటిన అతిథులు,విద్యార్థులు,పాఠశాల యాజమాన్యం
- అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ 2 హరికృష్ణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురంనాగరాజు,టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున




**బెళుగుప్ప జూలై 10 మనంన్యూస్ :** విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం ఎంతో దోహదపడుతుందని ఎంఈఓ 2 హరికృష్ణ పేర్కొన్నారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగాపిటీఎం 2.0 ( విద్యార్థుల తల్లి దండ్రులు,ఉపాధ్యాయుల సమావేశం) మండల కేంద్రమైన బెళుగుప్ప సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ 2 హరికృష్ణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు,టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తల్లిదండ్రులు, విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు ఎక్కడ వెనకబడి ఉన్నారు, తదితర విద్యార్థుల విద్యాభివృద్ధికి సంబంధించిన విషయాలు తెలుసుకోవాలంటే ఖచ్చితంగా ఇలాంటి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాలు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. విద్యార్థుల సామర్థ్యం తదితర విషయాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిని అభివృద్ధి చేయాలన్నారు. ప్రభుత్వము విద్యార్థుల్లో నూతన ఒరవడిని తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ మెగా పీటీమ్ 2.0 కార్యక్రమం చేపట్టారన్నారు. విద్యార్థుల అభివృద్ధికి ఇలాంటి సమావేశాలు ఒక వేదిక లాంటిది అన్నారు. ప్రతి విద్యార్థి మంచిగా చదువుకోవాలనే ఉద్దేశంతోనే తల్లికి వందనం పథకంతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15 వేల రూపాయలను తల్లుల బ్యాంక్ ఖాతాకు జమ చేశారన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల సలహాలు, పూర్వ విద్యార్థులు అనుభవాలు తెలియచేసారు. గురుపౌర్ణమి ని పురస్కరించుకొని విద్యార్థులు వారి తల్లులకు పాదపూజ నిర్వహించారు. అలాగే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజును పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, అతిథులు ఎంఈఓ హరికృష్ణ, టీడీపీ నాయకులు మల్లికార్జున, తల్లిదండ్రులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన మెగా పీటీమ్ 2.0 సెల్ఫీ స్టాండ్ వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులతో సెల్ఫీ తీసుకోవడంతో సందడి నెలకొంది. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు మ్యూజికల్ చైర్స్ ఆటను నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. చివరగా అతిథులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 హరికృష్ణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్ గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు,టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజీలో మెగా పేరెంట్ టీచర్ ఆత్మీయ సమావేశం

బాగా చదువుకోండి ఉన్నత పదవులు సాధించండి - టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున



**బెలుగుప్ప జూలై 10 మనం న్యూస్ :** మండలంలోని కేజీబీవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్ ఆత్మీయ సమావేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరందరూ బాగా చదివి ఉన్నత పదవులు పొందాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంఈఓ హరికృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, ఎస్ ఓ నాగరత్నం బాయి,విద్యార్థులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు, ముందుగా పూజా కార్యక్రమం నిర్వహించి, ప్రార్థన కార్యక్రమంతో కార్యక్రమం మొదలుపెట్టి, అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కాళ్ళకి నమస్కరించి తల్లికి వందనం చేయడం జరిగింది, పాఠశాల నిర్వహించిన వ్యాసరచన పోటీలలో నాయకులు అధికారుల చేతులమీదుగా బహుమతులు అందించడం జరిగింది అనంతరం నాయకులు అధికారులు మాట్లాడుతూతల్లి తండ్రులకు తమ పిల్లల చదువులు భారం కాకూడదనే తల్లికి వందనం పథకం ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నారని,ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు యూనిఫాం, బూట్లు, బెల్టు, బ్యాగ్ లు ఇస్తున్నారని,గత ప్రభుత్వంలోఅన్ని పథకాలకూ సొంతపేర్లు పెట్టుకున్నారని,ఇప్పుడు డొక్కా సీతమ్మగారి పేరు మధ్యాహ్న బడి భోజనానికి పెట్టాం, సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు విద్యార్థి కిట్ల లకు పెట్టామన్నారు, గతంలో ప్రభుత్వ కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులు చదువుకునే వారిని, ఇప్పుడు తక్కువ మంది చదువుతున్నారని , విద్యార్థుల సంఖ్య పెంచడానికి, హాస్టల్ వసతి కల్పించే విధంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపి హాస్టల్ వచ్చే విధంగా కృషి చేస్తా మన్నారు, ఇప్పుడున్న ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలో ఉండే విధంగా సౌకర్యాలు ఉన్నాయని కావున విద్యార్థులు పాఠశాలలో బాగా చదివి ఉత్తీర్ణత శాతం పెంచాలని తెలిపారు, విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, చదువు చెప్పిన ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని తెలిపారు.ఈకార్యక్రమంలో లెక్చరర్లు చౌడన్న, శివయ్య, శైలబాయి, చిరంజీవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కేజీబీవీ కళాశాల ఉపాధ్యాయరాలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు, యువతకు ఉపయోగపడేలా పరిశ్రమలు ఏర్పాటు చేయండి

- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు అనంతఎమ్మెల్యేదగ్గుపాటి విజ్ఞప్తి
- కేంద్ర మంత్రికి దగ్గుపాటిని పరిచయం చేసిన మంత్రి నారా లోకేష్
- అనంత యువతకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- మంత్రి నారా లోకేష్ కు వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం, జులై 10 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లాలో రైతులకు, యువతకు ఉపయోగపడే విధంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొనేందుకు గురువారం కేంద్రమంత్రి పుట్టపర్తికి విచ్చేశారు. అదే సమయంలో మెగా పీటీఎం కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి నారా లోకేష్ కొత్తచెరువుకు వచ్చారు. ఈ ఇద్దరు మంత్రులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పుట్టపర్తి విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే దగ్గుపాటికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన అనంతపురం నియోజకవర్గ పరిధిలో ఎక్కువమంది నిరుద్యోగ యువత ఉన్నారనివారికి ఉద్యోగాలు కల్పించేలా వ్యవసాయ అనుబంధ రంగ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లాలోఎక్కువగాపండ్ల తోటలు, వేరు శనగ, మిర్చి, టమోటా వంటి పంటలు సాగవుతున్నాయని వీటికి అనుబంధంగా ఉండే పరిశ్రమలు ఏవైనా ఏర్పాటు చేస్తే ఇటు రైతులకు అటు యువతకు ఉపయోగ పడతాయని కేంద్ర మంత్రి దృష్టికితీసుకెళ్లారు.దీనిపైకేంద్రమంత్రి సానుకూలంగాస్పందించారు.అన్ని అంశాలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇద్దరు మంత్రులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వీడ్కోలు పలికారు.

## గోరంట్లలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**గోరంట్ల జులై 09 మనం న్యూస్ :** గురుపౌర్ణమి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని సాయిబాబా ఆలయాలకు భక్తులు పోటెత్తారు.తెల్లవారుజాము నుంచే బాబా దర్శనం కోసం క్యూలైన్ల వేచి ఉన్నారు. క్షీరాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయాలన్నీ భక్తులతో రద్దీగా మారిపోయాయి. వేకువజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని సాయిబాబాను దర్శించుకుంటున్నారు.మండలపరిధిలోని నర్సింపల్లి పంచాయతీ బూడిద గడ్డపల్లి ఆలయంలోనూ అదేవిధంగా గోరంట్ల పట్టణంలో ఆర్కే థియేటర్ సమీపంలో ఉన్న షిరిడి సాయి బాబా ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వ ర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు నిర్వహిం చారు.గురు పౌర్ణమి రోజున, సాయి ౹బాబాను మేల్కొలిపే కాకడ్ హారతితో వేడుకలు ప్రారంభిస్తారు. ఆ తర్వాత, పవిత్రజలం, పుష్పాలు సమర్పించి, సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేస్తారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు భజనలు, కీర్తనలు చేస్తూ, సాయిబాబా నామస్మరణ చేస్తారు.సాయిబాబా జీవితవిశేషాలు,బోధనలుతెలిపే సాయి సచ్చరిత్రను పారాయణం చేస్తారు. భక్తులకు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.పెద్ద ఎత్తున హాజరైన హాజరైన భక్తులు సాయినాథుడిని దర్శించుకొని తన్మయానికి గురయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ బోయ శేఖర్ భక్తుల సౌకర్యార్థం బందోబస్తు ఏర్పాటు చేశారు.



## సోమఘట్టలో ఘనంగా పిటిఎం కార్యక్రమం : ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకమిచ్చిన తిప్పారెడ్డి

**చిలమత్తూరు, జులై 10, మనం న్యూస్:** మండల పరిధిలోని సోమఘట్ట ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మక తలపెట్టిన మెగా పీటీఎం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిటిడిపినాయకులుతిప్పారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన బ్యాగులు పుస్తకాలను పంపిణీ చేశారు. పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహంఇస్తాననిగత ఏడాది తిప్పారెడ్డి హామీ ఇచ్చారు. హామీ ప్రకారం.. పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు నేడు పది వేల రూపాయల నగదు ప్రోత్సాహకం అందజేశారు. పాఠశాల ప్రథమ స్థానం వచ్చిన విద్యార్థికి 5000 రూపాయలు, రెండో స్థానం విద్యార్థికి రూ.3000, మూడో స్థానం విద్యార్థికి రూ.2000ప్రోత్సాహకబహుమతిగా అంద ్జేశారు.ఈసందర్భంగా తిప్పారెడ్డి మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. మంచి మార్కులతో ప్రతిభ కనబరిస్తే ఈ ఏడాది కూడా మంచి ప్రోత్సాహకమిస్తానని హామీ ఇచ్చారు. బాగా చదివి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం కూడా విద్యా ర్థులకు, పాఠశాల అభివృద్ధికి ఎంతో సహాయం చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగప్ప, రామాంజినేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం పట్ల ఎస్పీ కృతజ్ఞతలు



**పుట్టపర్తి క్రైమ్ జులై 10 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు పర్యటన విజయవంతం చేయడం పట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం,అధికారులు, ప్రజాప్రతినిధులు మీడియా ప్రతినిధులకు జిల్లా ఎస్పీ వి. రత్న కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులో గురువారం జూనియర్ కళాశాల బాలుర,బాలికల పాఠశాలల్లో జరిగిన మెగా పేరెంట్స్ మీట్,తల్లికి వందనం కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం పర్యటనలో పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.ఎక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రతపరంగా అన్ని చర్యలు చేపట్టామన్నారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం,అన్ని శాఖల అధికారులు ,సహకారంతో సీఎం పర్యటన విజయవంతం కావడం పట్ల ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా మెగా పేరెంట్స్ సమావేశం



**సింగనమల జులై 10 మనంన్యూస్ :** సింగనమల మండల పరిధిలోని సోదనపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశము నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ 2 శివప్రసాద్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పిల్లలతో మన పాఠశాల ఆవరణంలో ఆనందంగా గడుపుతూ వారి విద్యా వికాసం,వివిధ అంశాలలో వారి అభివృద్ధిని ఉపాధ్యాయులతో చర్చించటానికి ఇది ఒక సదావకాశమని తెలియజేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సిరాజుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు, వారి అభ్యసన సామర్థ్యాలు, మౌలిక సదుపాయాలు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర, ఆటలు క్రీడలు క్రమశిక్షణ, రాబోయే రెండేళ్లలో పాఠశాల సాధించనున్న ఫలితాలు, చేరుకోనున్న లక్ష్యాలు తల్లికి వందనం గురించి తెలియజేశారు. తదుపరి తల్లులకు లెమన్ అండ్ స్పూన్ పోటీలు తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హంపాపురంలో ఆత్మీయ సమావేశం

**రాప్తాడు, జులై 10,మనంన్యూస్:** రాప్తాడు మండలం హంపాపురం ప్రభుత్వపాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి తండ్రులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యనుఅందిస్తామనిహెచ్ఎంచెన్నకేశవులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ సభ్యుడు రవి, తెలుగుదేశం పార్టీ నాయకులు నంబూరి ప్రతాప్,జయప్ప,ఫీల్డ్అసిస్టెంట్నంబూరిమధు,పాఠశాల చైర్మన్ వెంకటరమణ, వాటర్ షెడ్డు చైర్మన్ యోగేంద్ర, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బంగారు కుటుంబాల కోసం సీఎంకు అయిదు లక్షలు అందజేత

– ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు – గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పీవీ రాజీవ్ దేవ్ ను అభినందించిన ముఖ్యమంత్రి

**కొత్తచెరువు జులై 10 మనం న్యూస్ :** పి ఫోర్ బంగారు కుటుంబాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ తరఫున ఐదు లక్షల రూపాయలను గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పీవీ రాజీవ్ దేవ్ గురువారం కొత్తచెరువులో అందజేశారు మండల కేంద్రమైన కొత్తచెరువులోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ వారు 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అదేవిధంగా స్థానిక శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి గాను ఏడు ఎకరాల స్థలాన్ని తీసి ఇచ్చిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ అప్పన్న గారి రామప్ప కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సన్మానించి మెమెంటో అందజేశారు. అప్పన్న గారి రామప్ప కుమార్తె పి.వీ .పార్వతమ్మ, అల్లుడు పీవీ సూర్యనారాయణ లను వేదిక పైకి పిలిచి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శాలవా కప్పి అమౌంటు అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపల్ రామప్ప చేసిన సేవలను కొనియాడారు



# చంద్రగిరిలో తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం





**పెనుకొండ జులై 10 మనం న్యూస్ :** పెనుకొండ మండల పరిధిలోని చంద్రగిరి గ్రామంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయ ఆత్మీయ సమావేశం 2.0 ను గురువారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ఉపాధ్యాయలు ఎం. లాల్ పీరా, స్కూల్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, టిడిపి మాజీ సింగల్ విండో అధ్యక్షుడు జి లక్ష్మీనారాయణ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు పోతిరెడ్డి, పూర్వ విద్యార్థులు నరేష్, దాగులూరు,శ్రీ రాములు, ముత్యాలప్ప, గోపాల్ రెడ్డి,ముస్తప, మల్లారెడ్డి, ప్రకాష్, మారుతి, వెంకటేశులు, వినోద్, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.ఈ సమావేశంలో పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు అనే నినాదంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది.విద్యార్థుల ప్రగతి గురించి, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో పాఠ్యపుస్తకాలు, బ్యాగు, యూనిఫామ్, షూ, సాక్స్, టై,బెల్టు, డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థికి 13 వేల రూపాయలు, ఇంట్లో ఎంతమంది ఉన్నా అంతమంది విద్యార్థులకు 13000 రూపాయలు చొప్పున అందిస్తున్నారన్నారు. ఆటలు, పాటలు సాంస్కృతిక ఇతరత్రా రంగాలలో ప్రతిభ,ఆరోగ్య పరీక్షలు చేయించి వివరాలు పొందుపరుస్తారని హెూలిస్టిక్ కార్డ్స్ పంపిణీ చేయుట, విద్యార్థుల నమోదు శాతం పెంచుటకు పూర్వ విద్యార్థులతో చర్చించుట, విద్యార్థుల భవిష్యత్తు ఆశయాల గురించి,సీజనల్ వ్యాధుల పై అవగాహన గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి చర్చించారు. పాఠశాల ప్రాంగణంలో అమ్మ పేరుతో ఓ మొక్క నాటే కార్యక్రమంను నిర్వహించి, తల్లులకు ముగ్గులు పోటీలు, టగ్గాఫ్ వార్, తల్లులు కు మ్యూజికల్ చైర్స్, లెమెన్ స్పూన్, ఆటలు విద్యార్థుల తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం భోజన సదుపాయం కల్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



టిడిపి కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు

**చిలుమత్తూరు, జూలై 10, మనంన్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని చిలమత్తూరు టిడిపి మండల కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చిలమత్తూరు ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో జరిగిన పీటీఎమ్ లలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని తెలిపారు. విద్యాశాఖకు సీఎం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఆ శాఖను మంత్రి లోకేష్ కు ఇవ్వడమే అందుకు నిదర్శనమని అన్నారు. అనేక సంస్కరణలతో విద్యాశాఖను మంత్రి లోకేష్ ప్రక్షాళన చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ మధ్యనే డీఎస్సీ పరీక్షలు పూర్తిచేసి నియామకాలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. మోడల్ స్కూల్స్ కాన్సెప్ట్ తీసుకొచ్చి ప్రతి తరగతికీ ఒక ఉపాధ్యాయుడు ఉండేటట్లు చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గౌరీ శంకర్, అశ్వర్థప్ప, లక్ష్మీనారాయణ యాదవ్, విశ్వనాథ్ రెడ్డి, ముద్దన్న, నరసప్ప, గంగప్ప, తెలుగు యువత సభ్యులు మంజునాథ్, చంద్రమోహన్, కృష్ణమూర్తి, నాగేంద్ర, నాగరాజు, సతీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్, టీచర్ మీటింగ్‌తో విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు

తహసీల్దార్ షర్మిల – ప్రతి విద్యార్థి తల్లి పేరుతో ఒక మొక్క నాటి వాటిని పెంచాలి – పంచాయితీ సెక్రటరీ అశ్వర్థమ నాయుడు



**పామిడి జులై 10 మనం న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన పిటిఎం 2.0 మెగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గత ఐదేళ్లలో పాఠశాలల్లో నాడు నేడు పేరుతో కనీస వసతులు కూడా కల్పించకుండా నిర్వీర్యం చేశారని, నేడు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్యతో పాటు సన్న బియ్యంతో మంచి భోజనం అందిస్తున్నారని మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పిరా పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పాఠశాల లో జరుగుతున్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో




భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఘన స్వాగతం పలికారు. టంగుటూరు చిన్నప్ప శ్రేష్టి ప్రభుత్వ పాఠశాల లో మొక్కలు నాటటం జరిగింది..ఈ సందర్భంగా పంచాయితీ సెక్రటరీ అశ్వర్థమ నాయుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యొక్క ఉన్నతి కోసం మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారని, ప్రతి విద్యార్థి ఎలా చదువుతున్నాడు, ప్రవర్తన ఎలా ఉంది అని తెలుసుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తహసీల్దార్షర్మిలమాట్లాడుతూఅలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగారని, భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా సీట్లు లేవని చెప్పే రోజులు వస్తాయని అందుకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. బోల్లు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు ,



## టేకులోడు గురుకుల పాఠశాలలో ఘనంగా పీటీఎమ్



**చిలమత్తూరు, జులై 10, మనంన్యూస్:** మండల పరిధిలోని మహాత్మ జ్యోతిబా పూలే టేకులోడు బాలికల గురుకుల పాఠశాలలో గురువారం మెగా పేరెంట్‌టీచర్‌మీటింగ్‌కార్యక్రమంవిజయవంతంగానిర్వహించారు. తల్లిదండ్రులను పాఠశాలలోకి స్వాగతం పలుకుతూ చిన్నారుల నృత్య ప్రదర్శనతో అంగరంగవైభవంగాప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించడం, పాఠశాల యొక్క విద్యార్థిని తల్లి పేరుతో మొక్కలు నాటడం, తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులువారితల్లులకుపాదాభివందనంవంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శోభారాణి పాఠశాల యొక్క విజయాలను తెలియజేశారు. సైనింగ్ స్టార్స్ గంగా, శ్రావణి, అక్షయలు తమ విజయానికి చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ సల్మాన్‌రాజ్,టిడిపి మండల కోఆర్డినేటర్ రంగారెడ్డి, ఎక్స్ ఎంపీపీ అంజినప్ప, పదవీ విరమణ పొందిన కళాశాల అధ్యాపకుడు రమణారెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పవిత్ర పాఠశాల ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్



**అనంతపురం, జూలై 10 మనం న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సత్యసాయి జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ పుట్టపర్తి విమానాశ్రమంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుట్టపర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపునకు విశేష కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఐక్యంగా నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని చంద్రబాబు నాయుడు పత్తి చంద్రశేఖర్ కు సూచించారు.

## గురు పౌర్ణమి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి కిష్టప్ప

**రాయదుర్గం జూలై 10 మనంన్యూస్ :** గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా పట్టణంలోని సాయిబాబా ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో నియోజకవర్గం వాల్మీకిసంక్షేమసేవా సమితి అధ్యక్షులు, బాబా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పాల్గొన్నారు.గురువారం గురు పౌర్ణమి పురస్కరించుకొని బాబా ఆలయంలో ఉదయం నుండి ఆలయ కమిటీ అధ్యక్షులు జయంతి రాధాకృష్ణ అర్చకుల నిర్వహించిన పలు రకాల ప్రత్యేక పూజల్లో ఆయన ఆలయ కమిటీ సభ్యులతోపాటు, వాల్మీకి సంక్షేమ సేవా సమితి యువత నాయకుల బండి హరీష్ కుమార్, మీడియా సలహాదారులు బోయ పాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, గుండా మేస్త్రి మారన్న, లాలప్ప తదితరులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తుల కోసం స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వామివారి ప్రసాదం, భోజన సౌకర్యం కల్పించే సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్వామివారి సేవకులు రెవెన్యూ ఉద్యోగి కుమార్, ఖజానా శాఖ ఉద్యోగి హనుమాన్ జిరావు, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, గొల్ల నాగరాజు, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ ఉపాధ్యక్షులు గొల్ల నాగరాజు, సభ్యులు, మిత్రులు భీమరాజులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సంక్షేమం నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం

### విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు - మండల విద్యాధికారి చంద్రశేఖర్ నాయుడు



**అగళి,జూలై10 మనంన్యూస్ :** స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో మెగా తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ తిప్పే స్వామి పాల్గొన్నారు.ఇందులో భాగంగా మండల నాయకులు మాట్లాడుతూ కూటం ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముందు చూపుతో విద్యార్థులను అన్ని విధాలుగా ముందంజలో ఉండే విధంగా ఒకటవ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుకుంటున్న ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లికి లబ్ధి చేకూర్చారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో అత్యున్నతమైన విలువలతో కూడిన విద్యను అందించడం పిల్లలకు యూనిఫామ్ పుస్తకాలు డొక్కా సీతమ్మ పథకం ద్వారా మధ్యాహ్నం భోజనం పథకం వంటి సౌలభ్యాలు కల్పించడం జరిగిందిఅని అన్నారు. మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో ఒకే వేదికపై విద్యను బోధించే గురువులు తల్లిదండ్రులు విద్యార్థులు ఉండే విధంగా చేసి విద్యార్థుల నుండి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గౌరవ వందనం చేయించే కార్యక్రమం లాంటి మహెూత్తరమైన కార్యక్రమాలు కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమవుతాయని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య విలువలతో కూడిన జ్ఞానం నేర్పించాలని విద్యార్థులు ఎక్కువ సమయం తల్లిదండ్రుల కన్నా ఉపాధ్యాయుల దగ్గర ఉంటారని మంచి మార్గంలో వారిని తీర్చిదిద్దాలన్నారు. మండల విద్యాధికారి చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాప్రమాణాలు మెరుగు పరచడమే కాకుండా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతీసుకొంటున్నది. అందులో భాగంగానే మెగా పేరెంట్స్ మీటింగ్ టు జీరో లాంటి ఉత్తమ ప్రయోజనాలు కల్పించే వినూత్న కార్యక్రమాలు ప్రవేశ పెట్టారన్నారు. ఈ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిల్లల భవిష్యత్తును ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దడానికి ప్రత్యేక కృషి చేస్తుండటం హర్షణీయమన్నారు. దీనికి తోడుగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థుల విద్యాభివృద్ధిపై శ్రద్ధ వహించి సహకరిస్తే ఉత్తమ పలితాలు సాదించేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు. ప్రధానోపాధ్యాయులు.జడ్పిటిసి ఉమేష్. స్కూల్ కమిటీ చైర్మన్. పాఠశాలఉపాధ్యాయ బృందం. విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు

### హాజరైన విద్యార్థులు, తల్లి తండ్రులు,టీడీపీ నేతలు



**తనకళ్ళు, జులై 10 (మనంన్యూస్):** తనకల్లు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ ఘనంగా గురువారం నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఉన్నత పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటచలపతి ఆధ్వర్యంలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ (పి టిఎం 2.0) వైభవంగా ఒక పండుగ వాతావరణం లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల తాహశీల్దార్ సయ్యద్ సాబుద్దీన్, ఎంపీడీవో, రామనాయక్ తెలుగు యువత అధ్యక్షులు కావాడి ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అదే విధంగా బాలసంద్రం పంచాయతీలో ఘనంగా పేటెంట్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ నేతలు బుగుడే గోవిందు, హాస్పిటల్ డవలప్మెంట్ ఛైర్మెన్ ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల అధికారులుమాట్లాడుతూపేరెంట్‌టీచర్స్‌మీటింగ్‌ద్వారా 6-14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత విద్యను ఒక ప్రాథమిక హక్కుగా గుర్తించి ప్రభుత్వ పాఠశాలల పనితీరును మరింత మెరుగుపరిచే క్రమంలో స్థానిక భాగస్వామ్యం కల్పించి ఈ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను కచ్చితంగా నిర్వహించాలన్నదే మన ముఖ్యమంత్రి ఉద్దేశమని అన్నారు. అనంతరం తెలుగు యువత అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి పాఠశాలలను మరింత అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో రాష్ట్రంలో ఏ ఒక్క పేద విద్యార్థి కూడా పేదరికంతో వారు చదువు ఆగిపోకుండా కొనసాగించే విధంగా మన ముఖ్యమంత్రిఆలోచించి తల్లికి వందనం పేరుతో కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఒకటో తరగతి నుండి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి 13000 చొప్పున వారి తల్లులు ఖాతాలోకి జమ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్న సంకల్పంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ద్వారా నాణ్యమైన సన్న బియ్యంతో, చాలా క్వాలిటీగావిద్యార్థులకు భోజనం చేసి పెడుతున్నారనిఈ సందర్భంగా తెలిపారు



# ఐఎఫ్టియు నగర కమిటీ కార్యాలయం ఏర్పాటు

**అనంతపురం జిల్లా 10 మనంన్యూస్ :** అనంతపురం నగరంలో గురువారం భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ ఎఫ్ టి యు ) నగర కమిటీ కార్యాలయమును శ్రీకంఠం సర్కిల్ ముందర వెంకటేశ్వర స్వామి టెంపుల్ ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ప్రారంభించడం జరిగింది. ఐఎఫ్‌టియు నగర అధ్యక్షుడు దావీద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ , జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు గద్దల నాగభూషణం, మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు పసులూరు ఓబులేసు , ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర , అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెద్దన్న, న్యాయ సామాజిక వేదిక జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప, ఆదినారాయణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 11 సంవత్స రాల పరిపాలనలో కార్మిక వర్గం మీద ఉక్కు పాదాన్ని మోపి కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు , పెట్టుబడిదారులకు, బహుళ జాతి కంపెనీలకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువస్తోందని, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కార్మికులకు పనిగంటలు పెంచడానికి ప్రయత్నించడం ఇన్ఫోసిస్, ఎల్ ఎన్ టి యు యాజమాన్యం వారు పని పెంచాలని కోరడం కార్మికుల శ్రమ ని మరింత దోచుకోవాలని ప్రభుత్వాలను కోరడమేనని . వీటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు ముక్తకంఠముతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించడం జరుగుతోందని, అనంతపురం నగరంలో అసంఘటిత కార్మికులకు సంబంధించిన సమస్యల మీద ఆ వర్గాల కార్మికులతో నిరంతరం సంబంధాలను ఏర్పాటు చేసుకొని వారి సమస్యల మీద ఉద్యమాలను నిర్మిస్తుందని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు చంద్ర చర్ల హరి , విద్యార్థి నిరుద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు రామన్న , హమాలీ యూనియన్ నాయకులు లింగమయ్య, రాంరెడ్డి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి లోకేష్ సురేష్, కుల నిర్మూలన పోరాట సంఘం జిల్లా నాయకులు ఓబులయ్య , ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు జిలాన్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు కమిటీ సభ్యులు , నరసప్ప ఓబులమ్మ కుమార్ నాగభూషణం సరోజమ్మ, నాగరత్న, దాదుబీ రామాంజ నేయులు, సత్తార్ ,రాందాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఉదుగురు శ్రీ కెంచమాంభదేవికి విశేష పూజలు



**అమరాపురం,జులై 10,మనంన్యూస్:** అమరాపురం మండలం,ఉదు గూరు శ్రీ కెంచమాంభ దేవికి గురు పౌర్ణమి సందర్భంగా గురువారం విశేష పూజలు నిర్వహించినట్లు దేవాలయం పట్టం పూజారప్ప సిద్దేశ్వర స్వామి తెలిపారు. ఉదయం వివిధ అభిషేకములు, కుంకు మర్చనలు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి,తీర్థప్రసాదంగావించారు, భక్తులకు అన్నప్రసాదంచేపట్టారు. ఈ కార్యక్రమంలో కర్నాటక,ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభకు మా ప్రభుత్వం అండగా ఉంటుంది

### గ్రామీణ యువతకు ప్రొఫెషనల్ క్రీడల్లో అవకాశాలు కల్పించడమే మా ధ్యేయం – మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం జూలై 10 మనంన్యూస్ :** ధర్మవరం నియోజక వర్గంలోని గొట్లూరు గ్రామానికి చెందిన వేటూరి పోతులయ్య, వేటూరి ధనమ్మ దంపతుల కుమారుడు వి.పవన్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సాయి కబడ్డీ ట్రైనింగ్అకాడమీ,హైదరాబాద్ – గచ్చిబౌలికి ఎంపిక కావడం హర్షణీయమని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.. గురువారం మంత్రి సత్యకుమార్ యాదవ్ ను ధర్మవరంలోని ఎన్డీయే కార్యాలయంలో పవన్, కోచ్ పృథ్వీ లు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, ధర్మవరంలోని ఆర్డీటీ క్రీడా మైదానంలో కోచ్ పృథ్వీ పర్యవేక్షణలో గత మూడు సంవత్సరాలుగా కబడ్డీ శిక్షణ పొందుతూ రెండు సార్లు జాతీయ స్థాయిలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన పవన్, ఇప్పుడు అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణా కేంద్రమైన సాయి అకాడమీలో స్థానం సంపాదించడం గొప్ప విషయం అన్నారు. పవన్ లాంటి యువ ఛాంపియన్లు మన ఆంధ్రప్రదేశ్కు గర్వకారణమన్నారు. గోట్లూరు గ్రామం నుండి జాతీయ వేదిక వరకు పవన్ చేసిన ప్రయాణం కృషి, క్రమశిక్షణకు ప్రతీకయని అన్నారు.. ఇటువంటి ప్రతిభావంతుల ఎదుగుదలకై తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే గ్రామీణ నేపథ్యానికి చెందిన యువతకు సరైన మార్గనిర్దేశం, శిక్షణ అందినపుడు వారు ప్రపంచస్థాయిలో రాణించగలరన్న దానికి పవన్ ఒక ఉదాహరణయని పేర్కొన్నారు. కోచ్ పృథ్వీ మార్గదర్శనం, పవన్ యొక్క పట్టుదల ఈ ఘనతకు కారణం అయ్యాయని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

### – శ్రీ సాయి స్మరణాలతో కిటకిట లాడిన ఆలయ ప్రాంగణం

**అమరాపురం,జులై 10,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయంశ్రీ షిర్డి సాయిబాబాకు వివిధ పూజలు జరిపి,సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం ప్రధాన అర్చకులు హరీష్ పట్టార్ బాబాకు ఉదయం నుంచి సాయంత్రం వరకుభక్తులచేవివిధరకాల అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులు తెచ్చిన వివిధ పూలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి మహా మంగళారతి,తీర్థ ప్రసాదం వినియోగించారు. పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు శ్రీ సాయి బాబా సేవా సమితి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారు పెద్దఎత్తునఅన్నదానకార్యక్రమంనిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# త్వరలో రెండవ విడత తల్లికి వందనం

### – ప్రభుత్వ విద్యాసంస్థల్లో అత్యుత్తమ ఫలితాలు – ఆర్థిక, ఆరోగ్య భద్రతతో కూడిన విద్యే 'కూటమి' లక్ష్యం – మంత్రి సవిత



**పెనుకొండ జులై 10 మనం న్యూస్ :** ఆర్థిక, ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన మెగా విద్యార్థులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...విద్య అందరికీ అందుబాటులో ఉండేలా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో విద్యా వ్యవస్థలో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. త్వరలో రెండో విడత తల్లికి వందనం నిధులు విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేశామన్నారు. తల్లికి వందనం రెండవ విడతలో ఒకటో తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరిన విద్యార్థులతల్లుల బ్యాంకు ఖాతాల్లో తల్లికి వందనం



నిధులు జమ చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,94,774 విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లను పంపిణీ చేశామని, ఆ కిట్లలో రూ.2,500ల విలువ గల మూడు యూనిఫాం దుస్తులు, బూట్లు, బెల్ట్, పాఠ్య, నోటు పుస్తకాలు, డిక్షనరీ ఉన్నాయన్నారు.

**రికార్డు స్థాయిలో మెగా పీటీఎం 2.0 నిర్వహణ :** రికార్డు స్థాయిలో 61 వేల ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో రెండు కోట్ల మందికి పైగా విద్యార్థులు, వారి తల్లి దండ్రులతో మెగా పీటీఎం 2.0 నిర్వహిస్తున్నామన్నారు. బడుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా మెగా పీటీఎం చేపట్టామన్నారు. విద్యార్థుల ప్రగతి,అభ్యాసనసామర్థ్యాలపెంపుపైనా సమావేశంలో చర్చిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, గురువులు, మహిళలు, తోటివారి పట్ల ఎలా మెలగాలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు.

**పిల్లలను డ్రగ్స్ కు దూరంగా ఉంచండి :** విద్య ఎంత ముఖ్యమో క్రమశిక్షణ అంతకంటే ప్రధానమని మంత్రి సవిత స్పష్టంచేశారు. ప్రస్తుతం డ్రగ్స్ విచ్చలవిడిగా లభ్యమవుతోందని, పిల్లల పట్ల తల్లిదండ్రులుఅప్రమత్తంగాఉండాలని సూచించారు. రోజూరెండుమూడుగంటలపాటు తల్లిదండ్రులు తమ పిల్లలతో గడపాలన్నారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు పిల్లలను దూరం గా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పిస్తామన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్కు దూరంగా ఉండాలని, అవసరమైన మేరకు మాత్రమే టెక్నాలజీ వాడుకోవాలని తెలిపారు.

**ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యుత్తమ ఫలితాలు :** కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యలు కారణంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో సత్ఫలితాలిస్తున్నాయన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో క్వాలిఫైడ్ టీచర్లతో బోధన చేస్తున్నామన్నారు. గతంలో



ఎన్నడూలేనివిధంగా ప్రభుత్వ పాఠశాలలు, ఎంజేపీ స్కూళ్లలో అడ్మిషన్లు పూర్తయ్యాయనే బోర్డులు ఏర్పాటుచేస్తున్నారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల విద్యార్థుల కంటే, గత మార్చిలో నిర్వహించిన టెన్త్, ఇంటర్ లో కూడా ఎంజేపీ, కస్తూర్బా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారన్నారు. ప్రభుత్వమందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాల, హాస్టల్ విద్యార్థులు విద్యలో ఉన్నతంగా రాణించాలని మంత్రి సవిత సూచించారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి పేరుకు తీసుకురావాలన్నారు.

**విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్టులు :** విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ... ప్రతి విద్యార్థి చేత తమ తల్లి పేరు మీద మొక్క నాటిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందుకోసం విద్యార్థులు గ్రీన్ పాస్ పోర్టులు అందజేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి తాము నాటిన మొక్కను మూడేళ్ల పాటు సంరక్షించాల్సి ఉంటుందన్నారు. పెళ్లి రోజు, పుట్టిన రోజు ఇలా ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మొక్కలు నాటే అలవాటుఅందరూచేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ స్వాతి, ఎంపీడీవో నరేష్ కృష్ణ ,మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, పట్టణ కన్వీనర్ శ్రీరాములు, మండల కన్వీనర్ ఈశ్వర్ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ,ప్రభుత్వజూనియర్ కళాశాల సిబ్బంది,విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా తల్లితండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు




**చెన్నేకొత్తపల్లి జూలై 10 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థిని ,విద్యార్థుల తల్లితండ్రులకు భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూలు డ్రెస్సులు ,పుస్తకాలు మొదలగు వాటిని విద్యార్థులకు అందజేస్తూ తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థి తల్లికి 13 వేల రూపాయల మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతోంది. తల్లికి వందనం అంటే అర్థం వచ్చే విధంగా పాఠశాలల్లో విద్యార్థులు తల్లులకు పాదాభివందనం చేశారు. స్థానిక ఆదర్శ పాఠశాల కు ముఖ్య అతిథులుగా డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జనార్దన్ రావు , స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాల కు స్థానిక ఎంఆర్ఓ సురేష్ బాబు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.స్థానిక ఎంపీడీవో బాలకృష్ణుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ఆవరణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యా వికాసం అంశాలపై ఆయన మాట్లాడారు.విద్యార్థుల ప్రగతి నివేదికలను అందజేశారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు ఉపాధ్యాయులు విద్యార్థులతల్లిదండ్రులతోప్రతిజ్ఞకార్యక్రమంజరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ ఆట పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత, జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఓబులమ్మ ,కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ స్థానిక అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## సిఎం చంద్రబాబు మంత్రి లోకేష్‌లను కలసిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర,జులై 10,మనంన్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నరచంద్ర బాబు నాయుడు, రాష్ట్ర విద్యశాఖ మంత్రి నారా లోకేష్ లను మడకశిర ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు మర్యాద పూర్వకంగా కలిశారు.మెగా పీటీఎం 2.0 (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) కార్యక్రమంలో పాల్గొనడానికి శ్రీ సత్యసాయి జిల్లాకు గురువారం విచ్చేసిన సిఎం,మంత్రి లను పుట్టపర్తి విమానాశ్రయంలో ఎమ్మెల్యే మర్యాదపురకంగాకలిసి వివిధ విషయాలు పట్ల చర్చించారు.సిఎం చంద్రబాబుకు వినతి పత్రం అందించారు.ఈకార్యక్రమంలో హిందూపురం ఎంపి బికె పార్థసారథి,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తదితరులు కలసి వీడ్కోలు పలికారు.



# పాఠశాలల అభివృద్ధిలో పూర్వవిద్యార్థులు భాగస్వాములు కావాలి




- పోటీప్రపంచాన్ని తట్టుకునేలా పాఠ్యాంశాల్లో సమూల మార్పులు తెస్తున్నాం
- నైపుణ్యాల పెంపుదలకు లీప్ పేరుతో ఎపి మోడల్ స్కూలు ఎడ్యుకేషన్
- విలువలతో కూడిన విద్యకోసం చాగంటి కోటేశ్వరరావు ద్వారా పుస్తకాలు
- 2.3 కోట్లమంది భాగస్వాములైన ఈ మెగా పిటిఎం చరిత్రలో ఓ రికార్డు
- కొత్తచెరువు మెగా పిటిఎం కార్యక్రమంలో రాష్ట్ర విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్

**అనంతపురం జులై 10 మనం న్యూస్ ప్రతినిధి :** ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా తాము చదువుకున్న పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములై విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జిల్లాపరిషత్ హైస్కూలులో గురువారం నిర్వహించిన మెగా పిటిఎం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి విజయం వెనక ఒక టీచర్ ఉంటారన్నారు. బ్లాక్ బోర్డ్ మీద చాక్ పీస్ తో అక్షరాలు రాసి ఛాంపియన్స్ ని తయారు చేస్తారన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో చదువుతో పాటు జీవిత పాఠాలు నేర్పుతారని, స్టూడెంట్ ర్యాంక్ కొడితే టీచర్ కి ఆనందం, స్టూడెంట్ కి ఉద్యోగం వస్తే టీచర్ కి పండగ. అందుకే మనం ఎంత ఎత్తుకి ఎదిగిన మనకి పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను, మనం చదువుకున్న స్కూల్ ని జీవితాంతం మర్చిపోకూడదని నారా లోకేష్ సలహా ఇచ్చారు. కొత్తచెరువు గ్రామానికి ఓ ప్రత్యేక ఉందని, జిల్లాలనే కాదు మన గ్రామానికి కూడా ప్రత్యేకత ఉందన్నారు.ఎన్టీఆర్ ను బర్తరఫ్ చేస్తే ప్రజలు స్వచ్ఛందంగా స్పందించి ఇద్దరు పోరాడి ప్రాణాలు కోల్పోయిన సంఘటన మరువరానిదన్నారు.

**త్వరలోనే కొత్త టీచర్ల నియామకం :** నేటి పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలబడేలా కెజి నుంచి పిజివరకు పాఠ్యాంశాల్లో సమూల మార్పులు తెస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గతంలో కేవలం 1200 మాత్రమే వన్ క్లాస్ - వన్ టీచర్ పాఠశాలలు ఉండగా, ఇప్పుడు తరగతికొక ఉపాధ్యాయుడు ఉండేలా 9,600 మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటుచేశామన్నారు. బ్యాగ్ బరువు తగ్గించేందుకు సెమిస్టర్ వారీగా పుస్తకాలను రూపొందించామన్నారు. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలలో రు.10 వేల కోట్లు జమచేశామన్నారు.సమగ్ర అభ్యాసం, విద్యా నైపుణ్యాలను పెంచడమే లక్ష్యంగా చేసుకుని తాము లీప్ (లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) పేరుతో ఆంధ్ర మోడల్ స్కూల్ ఎడ్యుకేషన్ను ప్రవేశపెట్టామన్నారు. దేశంలోనే అతిపెద్ద నియామకాలలో ఒకటైన మెగా డి.ఎస్.సినివిజయవంతంగా నిర్వహించామన్నారు. ఆగస్టు నెలాఖరులోగా 16,347మందికి నియామక ఉత్తర్వులు అందజేయ బోతున్నామని లోకేష్ వెల్లడించారు.

**పేదరికాన్ని రూపుమాపే ఆయుధం విద్య :** పేదరికం నుండి బయటకు తెచ్చే ఒకే ఒక్క ఆయుధం విద్య అని తాము బలంగా నమ్ముతున్నామన్నారు.జ్ఞానం అంతిమ లక్ష్యం స్వేచ్ఛ... సంస్కృతి అంతిమ లక్ష్యం పరిపూర్ణత... జ్ఞానం అంతిమ లక్ష్యం ప్రేమ... విద్య అంతిమ లక్ష్యం శీలమని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా గురుపౌర్ణమి రోజు చెప్పారన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో జరుగుతున్న ఈ మెగా పీటీఎం కార్యక్రమంలో తాను పాల్గొనడం తన అదృష్టంగా తాను భావిస్తున్నానన్నారు. ఇది తన జీవితంలో మరిచిపోలేని రోజన్నారు. ఎపి విద్యారంగ చరిత్రలోనేసరికొత్త రికార్డు మన మెగా పిటిఎం 2.0.యని ఆయన పేర్కొన్నారు. తాను చదువుకునే రోజుల్లో తన స్కూలులో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మీటింగ్ జరిగేదన్నారు. కానీ తన నాన్న బిజీగా ఉండటం వల్ల ఎప్పుడు హాజరయ్యేవారు కాదన్నారు.. ఎప్పుడూ తన అమ్మే వచ్చేవారన్నారు.. ఇప్పుడు దేవాంశ్ చదువుతున్న స్కూల్లో పేరెంట్ టీచర్ మీటింగ్ జరిగితే వెళ్లడానికి తనకు కుదరడం లేదన్నారు. తన భార్య బ్రాహ్మణి వెళుతుందన్నారు.. కానీ ఈ రోజు తన నాన్నతో కలిసి, తాను ఇద్దరం లక్షల మంది పిల్లలు హాజరైన మెగా పిటిఎం 2.0కి హాజరు కావడం తనకు సంతోషంగా ఉందన్నారు.

**నాణ్యమైన విద్య అందిస్తున్నాం :** మాతృ దేవో భవ... అమ్మ అంటే రెండు అక్షరాలు కాదని,కనిపించే దేవతయన్నారు.. అమ్మ అంటే ధైర్యమని, మనకు నడక నేర్పేది, బాధ్యతలు తెలియజేప్పేది అమ్మయని అన్నారు. మన భవిష్యత్తు కోసం జీవితాన్ని త్యాగం చేసేది అమ్మయేనని, ఇక్కడ ఉన్న తల్లులు అందరికి వందనం తెలియజేస్తున్నామన్నారు. అందుకే ముఖ్యమంత్రి కేవలం డబ్బులు ఇవ్వడం కాదు, గౌరవం నిలపాలని చెప్పడం జరిగిందన్నారు.అమ్మను గుండెల్లో పెట్టుకొని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యను తయారు చేయాలన్నారు. అందుకే పుస్తకాలు, యూనిఫాంలు, షూలు నాణ్యమైనవి ఇచ్చామన్నారు. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే ఎటువంటి ఆర్థిక భారం ఉండదన్నారు.. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, షూ, బెల్ట్, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. వారిద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.. చిన్నారులను బాయిలర్ కోళ్లలా కాకుండా వారి సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలు, పాటలు, యోగా అన్నీ నేర్పిస్తున్నామన్నారు. పది, ఇంటర్ ఫలితాల్లో మనవాళ్లు అద్భుతమైన ప్రతిభచాటారని, వారికి షైనింగ్ స్టార్స్ పేరిట అవార్డులు కూడా ఇచ్చామన్నారు.

**రాజకీయాలకు అతీతంగా విద్య :** ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్నారు. రాజకీయాలు గేటుబయటే, పాఠశాలలో అడుగుపెట్టడానికి లేదన్నారు.. విద్యావ్యవస్థలో రాజకీయాలు వద్దని, ఫలితాలపై మాత్రమే దృష్టి పెట్టాలన్నది తమ విధానమన్నారు. గతంలో మాదిరి పార్టీ రంగులు, ఫోటోలు విద్యార్థులకు ఇచ్చిన పుస్తకాలు, వస్తువులపై ఎక్కడ కనిపించవన్నారు. స్కూల్స్ లో విద్యకు సంబంధించిన కార్యక్రమాలు తప్ప ఏ ఇతర కార్యక్రమాలు చేయడానికి వీల్లేదని ఆదేశాలు ఇచ్చామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ఒకే రోజు మెగా పిటిఎం నిర్వహించడం ఒక రికార్డుయని నారా లోకేష్ పేర్కొన్నారు. 2.30 కోట్ల మంది పాల్గొనే అతి పెద్ద పేరెంట్ టీచర్ మీటింగ్‌గా రికార్డ్ సృష్టించబోతోందన్నారు. ఉపాధ్యాయులు, తల్లి-దండ్రులు, విద్యార్థులను అనుసంధానం చేయడమే ఈ మెగా పిటిఎం లక్ష్యమన్నారు. మెరుగైన విద్య అందించడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.. మన పిల్లల్లో అద్భుతమైన శక్తి ఉందని,దారి చూపిస్తే ప్రపంచాన్ని శాసిస్తారన్నారు. పిల్లలను ప్రయోజకులుగా మార్చే బాధ్యత తాను తీసుకుంటానని లోకేష్ అన్నారు.

**తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలి :** ఉపాధ్యాయులు ఎంత చెప్పినా, పిల్లలు ఇంటికి వెళ్లిన తర్వాత తల్లి-దండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలన్నారు.. పిల్లలకి ఈ రోజు స్కూల్లో ఏం పాఠాలు చెప్పారు, హోంవర్క్ చేసారా,లేదా అనేది వారు గమనించాలన్నారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధిని తెలియజేసే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు తాము అందజేస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమములో తల్లి-దండ్రుల నుండి అభిప్రాయాన్ని తీసుకుంటామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీజీ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మపేరుతో ఒక మొక్క నాటాలని) పిలుపునివ్వడం జరిగిందన్నారు. తనకు సోదర సమానమైన పవనన్న కోటిమొక్కలు నాటాలని సవాల్ విసిరారని,ఆయన సవాలును తాను స్వీకరిస్తున్నానన్నారు. ఒక విద్యాశాఖ ద్వారానే కోటిమొక్కలు నాటే బాధ్యత స్వీకరిస్తామన్నారు.. గ్రీన్ పాస్ పోర్టులో మూడేళ్లపాటు మొక్క పరిరక్షణ వివరాలు పొందుపరుస్తా మన్నారు. బాధ్యత పెంచేందుకే పిల్లలకు గ్రీన్ పాస్ పోర్టులు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 45 లక్షల మంది విద్యార్థులతో మొక్కలు నాటిస్తున్నామని మంత్రి లోకేష్ వెల్లడించారు.

**కష్టమైన మార్గాన్నే ఎంచుకోండి :** జీవితంలో ఎల్లప్పుడూ కష్టతరమైన మార్గాన్నే ఎంచుకోవాలని,చిన్నచిన్న విషయాలకే విద్యార్థులు కుంగిపోకూడదన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా జీవితంలో లక్ష్యసాధనతో ముందుకు సాగాలని లోకేష్ పిలుపునిచ్చారు.. ఒక సబ్జెక్టులో ఫెయిల య్యారని పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఆ ఫెయిల్యూర్ మనలో కసి, పట్టుదల పెంచాలి కానీ, అధైర్యపడకూడదన్నారు.తనకు విద్యాశాఖ కేటాయిస్తున్నారనే వార్త రాగానే చాలా మంది శ్రేయోభిలాషులు ఫోన్ చేసి, ఆశాఖ తీసుకోవద్దని తనకు సలహా ఇచ్చారన్నారు.. రోజూ తలనొప్పులతో కూడిన సంక్లిష్టమైన డిపార్ట్‌మెంట్ అని చెప్పారని, అయినప్పటికీ తాను ఎప్పుడూ సవాళ్లను ఇష్టపడతానన్నారు. తాను తొలిసారి పోటీకి ఎంచుకున్న మంగళగిరిలో టీడీపీ అంతకు ముందు 37 సంవత్సరాలుగా గెలవలేదన్నారు.. మొదటి ప్రయత్నంలో నేను ఓడిపోయానని, అయి నప్పటికీ తాను అయిదేళ్ల ప్రజలకు సేవచేస్తూనే ఉన్నానన్నారు. ఫలితంగా గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తాను రాష్ట్రంలో మూడవ అత్యధిక మెజారిటీతోగెలవడంజరిగిందన్నారు.విద్యాశాఖ మంత్రిగా అద్భుతమైన సంస్కరణలు అమలులోకి తెచ్చామన్నారు.. విద్యాశాఖను సవాలుగా స్వీకరించా...ఇప్పుడు విద్యాశాఖ తన ముందున్న పెద్ద సవాలని, గత ఏడాది కాలంగా తాను ఈ శాఖలో నెలకొన్న ప్రాథమిక అంశాలను పరిష్కరించడంపై తాను దృష్టి పెట్టానన్నారు.తాను బాధ్యతలు స్వీకరించినప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యకు సంబంధించిన గణాంకాలు కూడా సరిగాలేవన్నారు. విద్యా మంత్రిగా తన ప్రయాణం అక్కడ నుంచే ప్రారంభమైందన్నారు. కెజి నుంచి పిజివరకు విద్యను బలోపేతం చేసే లక్ష్యంతో తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. గతంలో చిక్కీల నుండి గుడ్లు, యూనిఫాంలు, పాఠశాల గోడల వరకు ప్రతిదీ రాజకీయ పార్టీ రంగులు, నాయకుల ఫోటోలతో నిండి ఉండేదని,ఇప్పుడు తాము భారతీయ విద్యకు నిజమైన చిహ్నం అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీద అధిక-నాణ్యత గల విద్యా కిట్‌లను అందిస్తున్నామన్నారు.. గతంలో చిక్కీలు, గుడ్లు, మధ్యాహ్న భోజనంలో నాణ్యత ఉండేది కాదన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం తాము పెడుతున్నామన్నారు.. గత పిటిఎం సందర్భంగా సిఎం సన్నబియ్యంతోభోజనంపెట్టాలని ముఖ్యమంత్రి చెప్పారని, ఆయన సూచనమేరకు డొక్కా సీతమ్మ పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తున్నామ న్నారు. విద్యార్థుల్లో పౌష్టికాహారం కోసం అన్నిప్రభుత్వ పాఠశాలలకు రాగి జావను ఉచితంగా అందిస్తున్న భగవాన్ శ్రీ సత్య సాయి ట్రస్ట్‌ను తాను అభినందిస్తున్నానన్నారు..

**మహిళలను గౌరవించేలా పాఠాలు :** మొదటిసారిగా విలువ ఆధారిత విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించామని,కాలం మారింది, విలువలు పడిపోయాయన్నారు. విలువలతో కూడిన విద్య అందించాలని సీఎం చంద్రబాబు చెప్పారన్నారు.. చాగంటి కోటేశ్వరరావును కేబినెట్ ర్యాంకుతో సలహాదారుగా నియమించడం జరిగిందన్నారు. తనకు ఎటువంటి సౌకర్యాలు అవసరం లేదని చాగంటి చెప్పారన్నారు. అటువంటి వ్యక్తి నాయకత్వంలో ప్రత్యేకంగా పుస్తకాలు తయారుచేసి అందిస్తున్నామన్నారు.. సమాజంలో ఇప్పటికీ మహిళలపై దాడులు జరుగుతున్నాయని, మార్పు ఇంటినుంచే మొదలు కావాలన్నారు. గాజులు తొడుక్కో, అమ్మాయిలా ఏడవొద్దు వంటి పదాలు వాడకూడదన్నారు.. 1,2 తరగతుల పాఠ్యపుస్తకాల్లో ఇంటిపనుల బొమ్మలను చెరోసగం ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు.. మార్పు మన మనసు నుంచి, మన ఇంటినుంచి రావాలన్నారు. పాఠశాలల్లో విలువలను బోధించడానికి ప్రభుత్వం ద్వారా ప్రత్యేక పుస్తకాలు, వీడియోలను అభివృద్ది చేసి అందిస్తున్నా మన్నారు. తరగతి గది స్థాయి నుండే మహిళల పట్ల గౌరవం పెంపొందించే పాఠ్యాంశాలను పొందుపర్చామన్నారు. పాఠశాలల్లో యోగా,క్రీడలను ప్రోత్సహించడానికి ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించా మన్నారు. ప్రధాని నేతృత్వంలో ఒకేసారి 3లక్షలమందితో యోగాంధ్ర నిర్వహించి రికార్డు సృష్టించామన్నారు..ఉపాధ్యాయుల బదిలీ చట్టాన్ని తెచ్చి 67,732 మంది ఉపాధ్యాయ బదిలీలు చేసామన్నారు. 4,477 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు పారదర్శకంగా కల్పించామన్నారు.

**విసిలుగా విద్యావేత్తల నియామకం :** గత వైసిపి ప్రభుత్వం నిలిపివేసిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనాన్ని తాము తిరిగి ఇస్తున్నామన్నారు. లక్ష మంది ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తో పాటు ఎన్.ఈ.ఈ.ట్, జె.ఈ.ఈ. శిక్షణను అందిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయాలకు విసిలుగా రాజకీయాలకు సంబంధంలేని ఐఐటి, ఎన్ఐటి వంటి ప్రఖ్యాత సంస్థల్లో పనిచేసిన విద్యావేత్తలను నియమిస్తున్నామన్నారు. ప్రాజెక్ట్ అక్షర ఆంధ్ర ద్వారా రాష్ట్రంలో నూరుశాతం అక్షరాస్యతకు కృషిచేస్తున్నామన్నారు.. సినిమా ప్రారంభానికి ముందు ముఖేష్ యాడ్ వస్తుందని, డ్రగ్స్ వల్ల అంతకంటే దారుణమైన పరిస్థితి వస్తుందని, చిత్తూరు జిల్లాలో ఓ తల్లి ఆవేదనను యువగళం సందర్భంగా నేరుగా తాను చూశానన్నారు. ఆరోజే డ్రగ్స్ పై యుద్ధం ప్రకటించాలని నిర్ణయించుకున్నా మన్నారు. ఒక్క సెకను పొరపాటు చేస్తే తల్లిదండ్రులు ఇబ్బంది పడతారని,విద్యార్థులు మాదకద్రవ్యాల వైపు మళ్లకుండా డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నామని మంత్రి నారా లోకేష్ చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ చేతన్, ఎంపి బికె పార్థసారథి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## హాస్టళ్ళ నిర్వహణకు వార్డెన్లు అప్పుల పాలు

ప్రభుత్వం ఒక విద్యార్థికి అందిస్తున్న 48 రూపాయలతో మెనూ అమలు చేయడం సాధ్యం కావడం లేదని అనంతపురం నగరంలో ఉన్న సాంఘిక సంక్షేమశాఖరెండోనెంబర్ హాస్టల్ వార్డెన్ కే.లక్ష్మీనారాయణ మెనూ అమలుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడానికి వార్డెన్లు అప్పుల పాలు అవుతున్నట్లు ఆయన తెలిపాడు. అనంతపురంలో రెండు రూపాయల వడ్డీకి ఎక్కడ అప్పు దొరకడం లేదని, మెనూ అమలు చేయాలంటే అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆయన హాస్టల్ లో 130 మంది విద్యార్థులు ఉన్నట్లు చెప్పాడు. 130 మంది విద్యార్థులకు మెనూ అమలు చేయడం కోసం అప్పులు చేయకతప్పడంలేదన్నారు. అధిక వడ్డీలకు అప్పు తెచ్చి హాస్టల్ నిర్వహిస్తున్నట్లు వార్డెన్ కె లక్ష్మీనారాయణ చెప్పాడు. ప్రభుత్వం ఒక విద్యార్థికి చెల్లిస్తున్న 48 రూపాయలను పెంచితే తప్ప వార్డెన్లకు అప్పుల భారం తప్పేలా లేదు.

## తోలుబొమ్మల పరిశ్రమకు జీవం పోసిన చలపతిరావు

### పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ దళవాయి చలపతిరావును సత్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం జులై, 10 మనంన్యూస్ :** తోలుబొమ్మల కళకు దళవాయి చలపతిరావు జీవం పోశారని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ కొనియాడారు. గురువారం ఆయన ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి వెళ్లి పద్మశ్రీ అవార్డు గ్రహిత దళవాయి చలపతి రావును మర్యాద పూర్వకంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ తోలుబొమ్మల కళలో చలపతి రావు అజరామర కీర్తిని సంపాదించారన్నారు. ఆయన జీవితంలో తోలుబొమ్మల కళను కాపాడేందుకు చేసిన సేవలను మంత్రి కొనియాడారు. నిమ్మలకుంట గ్రామాన్ని తోలుబొమ్మల గ్రామంగా గుర్తిస్తూ, చలపతిరావుని గ్రామ సాంస్కృతిక ప్రతీకగా నిలిచారని కొనియాడారు. అత్యంత ప్రాచీనమైన, అపురూపమైన తోలుబొమ్మలాటను ప్రజల్లోకి తీసుకువచ్చిన మహోన్నత కళాకారుడు చలపతి రావు యేనని అన్నారు. ఆయన జీవితంలో చాలామంది కళాకారులకు ప్రేరణగా నిలిచారన్నారు. చేతితో తయారుచేసే తోలుబొమ్మలు అద్భుతంగా ఉన్నాయన్నారు. తోలుబొమ్మల కళాకారులకు శిక్షణ ఇవ్వడం, తదితర రంగాలలో ఆయన చూపిన అంకితభావం మరపురానిదన్నారు. దళవాయి చలపతిరావు ఒక కళాకారుడే కాదు – మన సంస్కృతికి వారసుడన్నారు. భవిష్యత్ తరాల కోసం సజీవంగాఉంచేబ్రాండ్అంబాసిడర్వంటివారన్నారు. ఈ కళను ప్రోత్సహించడం, అలాంటి కళాకారులకు మద్దతు ఇవ్వడం తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. నిమ్మలకుంట గ్రామాన్ని తోలుబొమ్మల గ్రామంగా గుర్తించడమే కాక దళవాయి చలపతి రావును గ్రామ సాంస్కృతిక ప్రతీకగా కొనియాడారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో సాంప్రదాయ కళలను కాపాడేం దుకు తాము కృషి చేస్తామన్నారు. జానపద కళలు, కళాకారుల పట్ల గౌరవం, గుర్తింపుఇవ్వడమేతమప్రభుత్వధ్యేయమన్నారు. ఇలాంటిఅరుదైన సాంప్రదాయ కళలను, కళాకారులను మనం గౌరవించి, వారి శ్రమను గుర్తించి, మన వారసత్వాన్నినిలుపుకోవాలనిమంత్రిసత్యకుమార్ఆకాంక్షించారు. కార్యక్రమం లోపట్టణ బీజేపీ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్ర, నాయకులు గోనుగుంట్ల భూషణ, ఓబులేష్, నబి రసూల్, శ్యామరావు, గిర్రాజు నగేష్,రాజారెడ్డి, రాజు, లక్ష్మీనారాయణ, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాటుపడుతున్న సీఎం చంద్రబాబు





ఎంపీ అంబికా లక్ష్మీనారా యణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎం.ఈ.ఓ రామ గోవిందరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనరసింహ, పాఠశాల కమిటీ చైర్మన్ నారాయణ స్వామి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శివగంగాధర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ గుప్తా, సుగుణమ్మ, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు కేశవరెడ్డి, రంగన్న, బుల్లెట్ లింగమయ్య, హాస్పిటల్ కమిటీ సభ్యులు నరసింహులు, రైల్వే డివిజన్ కమిటీ సభ్యులు శివప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, బంధుక రాజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూసీఎం నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాటు పడుతున్నారన్నారువిద్యలో సమూల మార్పులు తీసుకు రావడానికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రతిభ గల విద్యార్థులకు రైజింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తాడిపత్రి పాఠశాల లో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం మూడు జతల యూనిఫామ్ దుస్తులు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, బ్యాగ్స్, షూస్ మొదలైన క్వాలిటీ వస్తువులను పాఠశాలప్రారంభంలోనేఅందజేయడం జరిగిందన్నారు. అలాగే పౌష్టికాహా రం అందిస్తూ పాఠశాలలో తగిన వసతులు ఏర్పాటు చేస్తున్నదన్నారు. కనుక విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు. విద్యార్థుల ఉజ్వల్ భవిష్యత్తుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ఎంతో కృషి చేస్తున్నారని ఎంపీ కొనియాడారు. ఇదిలా ఉండగా స్థానిక నాయకులు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేస్తున్న అభివృద్ధి పనులను తెలియజేస్తూ ఆయనను అభినందించారు. తమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చాలని కోరారు. ఇందుకు ఎంపీ సానుకూలంగా స్పందిం చారు. కాగా పాఠశాల విద్యార్థులందరికీ ఎంపీ మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఎంపీ తాడిపత్రిలోని శ్రీ సాయిబాబా మందిరాన్ని సంద ర్శించి, షిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరంఆలయ కమిటీ సభ్యులు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకుతీర్థప్రసాదాలు అం దించారు. స్థానికనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కేజీబివి లో ఉపాధ్యాయులు-తల్లితండ్రుల ఆత్మీయ సమావేశం




**బొమ్మనహాల్ జులై 10 మనంన్యూస్ :** మండల పరిధిలోని ఉద్దేహాళ్, శ్రీధర్ గట్ట, గోవిందవాడ, కళ్ళు దేవనహళ్లి, బొల్లనగుడ్డం, సింగేపల్లి, కృష్ణాపురం, గోనేహాళ్ పలు గ్రామాలలో మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కళాశాలలో, ఉన్నత, ప్రాథమిక, కస్తూర్బా, మోడల్ స్కూళ్లలో గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏర్పాట్లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆయా కళాశాలల ప్రిన్సిపల్ లు సుందరంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు నాణ్యమైన విద్యను పొందాలని విద్యార్థులకు పలు సూచనలను వెల్లడించారు. మీ తల్లిదండ్రులు మీ పట్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి విద్యను అభ్యసించి, ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలలో రాణించాలని పేర్కొన్నారు. 29 రాష్ట్రాల్లో చేయలేని మహోన్నతమైన పథకాన్ని మన రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు దృశ్య తల్లికి వందనము పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ కూడా 13 వేల రూపాయలు చొప్పున డబ్బులు తల్లుల ఖాతాలో వేయడం పై కొనియాడారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులకు ఆటలు పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసి వారికి భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీవో, మండల విద్యాధికారి, బొమ్మనహాల్ గ్రామ సర్పంచ్, పాఠశాల కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లో కమిటీ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


## విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ మాయాజాలం

- వేలిముద్రలు సేకరించి రైతులకు కుచ్చుటోపీ
- ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఉచిత కందులు గోవిందా..
- ఫోన్ పే ఆధారాలతో రైతు గోపాల్ యస్ఐకు పిర్యాదు
- మండల వ్యవసాయ అధికారికి సైతం స్పందించని అగ్రికల్చర్ అసిస్టెంట్
- ఏఈఓ చేతివాటం ఉన్నట్టు రైతులకు అనుమానం



**శెట్టూరు జులై10 మనంన్యూస్ :** ప్రభుత్వం రైతులకు ఇటీవలే ఉచితంగా కందులను సరఫరా చేసింది అయితే విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గాపనిచేస్తున్న విజయ్ రైతులకు పంపిణీ చేయకుండా వేలిముద్రలు సేకరించి రైతుల పేరుతో కందుల బ్యాగులను స్వాహా చేసుకున్నాడని రంగయ్యపాళ్యం గ్రామానికి చెందిన ఆర్.గోపాల్అనే రైతు ఆవేదన చెందారు. అందులో నేనుకూడా ఒక బాద్యుడనేనన్నారు. ఈ తంతు ఎక్కడిదో కాదు మండల పరిధిలోని ములక లేడుగ్రామ సచివాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న విజయ్ అనే అతను పలు అక్రమాలకు పాల్పడ్డాడని ఆ సచివాలయ పరిధిలో ఉన్న రైతులు, ప్రజలు ఆరోపించారు. గతంలో కూడా ప్రభుత్వం రాయితీ వేరుశనగ, ప్రత్యన్మయ విత్తనాల పంపిణీ,ఈ క్రాఫ్ బుకింగ్ కు సైతం రైతులవేలిముద్రలతోపాటుడబ్బులుకూడా వసూలు చేసుకొని ఫోన్ పే ద్వారా కూడా డబ్బులను వసూలు చేస్తూ రైతులను మోసంచేస్తూ ఐదు సంవత్సరాలు పదవీకాలం పూర్తిచేసుకొని ప్రస్తుతం కుందిర్పి మండలం మలయనూరు సచివాలయానికి బదిలీపై వెళ్లారు. రైతు గోపాల్ నాకు కందులు




ఇవ్వాలిని చరావాని ద్వారా అడగ్గా నీకిష్టమొచ్చింది చేసుకో నేను ఇవ్వను అని రైతును దాబాయించాడు. రైతుకు దిక్కుతోచక సంబంధిత మండల వ్యవసాయఅధికారివద్దతమ గోడును వివరిం చారు తమఉన్నతాధికారికికూడా స్పందిం చక పోవటంతోస్థానికపోలీస్ స్టేషన్లో బాధితుడు గోపాల్పిర్యాదు చేసాడు. నాకు న్యాయం చేయాలేని పక్షానజిల్లా ఉన్నతాధికారులదృష్టికి తీసుకెళ్తామన్నారు.